


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఆంధ్రప్రదేశ్ నేరాంధ్రప్రదేశ్‌గా మారిపోయింది వ్యవస్థలు చేస్తున్న హత్యలకు బడుగులు బలవుతున్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోయింది. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక.. రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక నిరుద్యోగుల భవిత ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# జగన్ పాలనలో దేవాలయాల భూములకూ రక్షణ కరువు!



- ఆలయాల నిర్మాణం, నిర్వహణకు రాష్ట్ర బడ్జెట్ నుంచే నిధులిస్తాం!
- వేద విద్యార్థులకు కూడా నిరుద్యోగ భృతి ఇస్తాం
- నియోజకవర్గాల్లో కమ్యూనిటీహాళ్లు, అపరకర్మల భవనాలు నిర్మిస్తాం
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బ్రాహ్మణులు సహకరించాలి
- బ్రాహ్మణులతో రచ్చబండ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్

4

# రౌడీ దర్బార్

- గూండాల్లా వైసీపీ నేతల వీరంగం
- గుంటూరు నగర కౌన్సిల్‌లో సమస్యలపై ప్రశ్నించిన టీడీపీ సభ్యులపై దాడి
- సమావేశానికి ఐ ప్యాక్ సభ్యుల రాకతో కలకలం
- బయటకు పంపించి వేసిన టీడీపీ నేతలు
- నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికిన కొవెలమూడి రవీంద్ర

8





# ఉరిమే ఉత్సాహం

- బైకు ర్యాలీలు, ప్రదర్శనలు
- రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యయాత్రలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు
- ప్రజల నుండి మంచి స్పందన

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యయాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. బైకు ర్యాలీలు, ప్రదర్శనలతో హోరెత్తించారు. ఇటీవల రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని ఆరు అంశాల వల్ల జరిగే మంచిని ప్రజలకు వివరిస్తూ, వారిని చైతన్యపరుస్తూ ఈ యాత్రలు జరుగుతున్నాయి. నేతల ప్రసంగాలకు ప్రజలనుండి కూడా మంచి స్పందన వస్తోంది. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. శుక్రవారం అనకాపల్లి పార్లమెంట్ యలమంచిలి, ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నూజివీడు, బాపట్ల పార్లమెంట్ పరిధిలోని సంతనూతలపాడు, ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కొండేపి, కనిగిరి, హిందూపురం పార్లమెంట్ పరిధిలోని కదిరి నియోజకవర్గంలో భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యయాత్రలు జరిగాయి.

10,11

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1753.4 కి.మీ. | 23-6-2023 నడిచిన దూరం: 16.3 కి.మీ. |
|---|---|---|

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 135వ రోజు



## 23-06-2023

**వజ్జావారిపాలెం, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా).**

**రాజారెడ్డి రాజ్యాంగంలో అరాచకాలకు అడ్డొస్తే దాడులు, ప్రశ్నిస్తే తప్పుడు కేసులే!**

ఈరోజు నిడిగల్లు శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, ఇనుగుంట వద్ద సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం లోకి అడుగుపెట్టాను. యువగళం ప్రారంభించాక అత్యధికంగా వెంకటగిరిలో 7రోజులపాటు 116 కిలోమీటర్లు సుదీర్ఘంగా పాదయాత్ర చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నన్ను కుటుంబసభ్యుడిగా భావించి వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు గత వారంరోజులుగా నాపై చూపిన ఆదరాభిమానాలు జీవితంలో మరువలేను. వెంకటగిరికి చెందిన వెంకటస్వామిరాజు తమ గోడు విన్నిస్తూ...2013 నుండి వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన వర్క్ ఇన్ స్పెక్టర్‌గా పని చేస్తున్నా. నా తండ్రి టిడిపి తరపున ఎంపిటిసిగా పోటీచేశారన్న కక్షతో 2021లో నన్ను ఉద్యోగం నుండి తొలగించారు. ప్రస్తుతం ఓ ప్రైవేటు కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నానని వాపోయా డు. గిరిజన హక్కుల పోరాట సంఘం నేత గజ్జల చెన్నకేశవులు తమ సమస్యను తెలియజేస్తూ... వెంకటగిరి పట్టణం 8వ వార్డులో 28 ఎస్టీ కుటుంబాలు 18 ఏళ్లుగా నివాసం ఉంటున్నాయి. కానీ ఆ భూమి అటవీశాఖకు చెందినదని, ఖాళీ చేయాలని గిరిజన కుటుంబాలని బెదిరిస్తున్నారు. గిరిజనులను అక్కడనుంచి పంపి ఆస్థలాన్ని వైసీపీ నేతలు కొట్టేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ అన్యాయంపై నేను పోరా డుతుంటే నాపై 4సెక్షన్ల కింద తప్పుడుకేసులు బనాయించారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో గతనాలుగేళ్లుగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీలకు చెందిన వేలాదిఎకరాల భూములను వైసిపినేతలు అడ్డగోలుగా కబ్జాచేస్తున్నారు. సిఎం జగన్ నేతృత్వాన రాజారెడ్డి రాజ్యాం గాన్ని అమలుచేస్తూ అరాచకం సృష్టిస్తున్నారు.ప్రజలంతా ఏకమై రాక్షసపాలనపై తిరుగుబాటు చేయడమే ఈసమస్యకు ఏకైక పరిష్కారం.

పాదయాత్ర దారిలో నిడిగల్లుకు చెందిన చంద్రమ్మ తమ ఇబ్బందులను చెబుతూ... నా భర్త డయాలసిస్ పేషెంట్. ఆయనకు వచ్చే పెన్షన్ డయాలసిస్ పరీక్షలకే సరిపోతోంది. నా కొడుక్కి మానసికంగా సరిగా లేదు. నాకు వయసు పైబడింది. మా ఇద్దరిలో ఒకరికి పెన్షన్ మంజూరు చేయాలని అడిగితే నిబంధనలు ఒప్పుకోవన్నారు. బతుకుబండి లాగడం కష్టంగా ఉందని కన్నీళ్ల పర్యంతమైంది. పిగిలాం దళితవాడకు చెందిన పార్వతి తమ కష్టాలను తెలియజేస్తూ... మాకు ఇంటిస్థలం ఉంది, ఇంటినిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అధికారులను ఎన్నిసార్లు అడిగినా స్పందించలేదు. ప్రస్తుతం పరదాలు కప్పుకుని బిక్కుబిక్కుమంటూ తలదాచుకుంటున్నాం, గాలి, వాన సమయంలో పైకప్పుగా వేసిన పట్టా లేచిపోతుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇద్దరు బిడ్డలతో ఈ ఇంట్లో ఉండాలంటే ఇబ్బందిగా ఉందని తెలిపింది. రాష్ట్రంలో ఇళ్లు కాదు ఊళ్లే నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పేవన్నీ బోగస్ మాటలేనని పార్వతక్క చెబుతున్న మాటలను బట్టి అర్థం కావడంలేదా?

జయంపు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అర్చకుల సాధకబాధకాలు విన్నాను. కుందుర్తి బాలసురేష్ శర్మ మాట్లాడుతూ... పేద బ్రాహ్మణులం చాలామంది అద్దెఇళ్లలో నివసిస్తున్నాం. కుటుంబసభ్యులు చనిపోతే అపరకర్మలు నిర్వహించడానికి ఇబ్బందిగా ఉంది, నియోజకవర్గానికి ఒకటి చొప్పున భవనం నిర్మించాలని కోరారు. ప్రసాదశర్మ మాట్లాడుతూ... నేను పనిచేసే శివాలయం ఎండోమెంట్స్ పరిధిలో ఉంది. గుడికి ఆదాయం వచ్చినపుడే మాకు జీతాలు ఇస్తున్నారు. ప్రభుత్వ ఖజానానుంచి నేరుగా జీతాలు ఇప్పించే ఏర్పాటుచేయాలని చెప్పాడు. సాయికుమార్ శర్మ మాట్లాడుతూ... గతంలో బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇచ్చేవారు, ఇప్పుడు అవి లేకపోవడంతో పేద బ్రాహ్మణులు ఇబ్బంది పడుతున్నామని వాపోయాడు. వెంకటగిరికి చెందిన మణికంఠ శర్మ మాట్లాడుతూ...అర్చక వ్యవస్థ రానురాను మరుగున పడుతోంది, ధూపదీప నైవేద్యాలు కరువవుతున్నాయి, ప్రైవేటు ఆలయాల నిర్వహణ కష్టంగా మారిందని తెలిపాడు. లోకేష్ కుమార్ శర్మ మాట్లాడుతూ... చిన్నవయసులో వేదపాఠశాలలో చేరి పదేళ్లు వేదవిద్య అభ్యసించాక సకాలంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నాం, మాకు కూడా నిరుద్యోగ భృతి ఇప్పించే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాడు. దేశంలో మొట్టమొదటి సారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసి, వారి సంక్షేమానికి నిధులు కేటాయించింది గత తెలుగుదేశం ప్రభుత్వం. కార్పొరేషన్ ద్వారా భారతి విద్యాపథకం కింద 88,670మంది పేద బ్రాహ్మణ విద్యార్థులకు రూ.112 కోట్లు ఉపకారవేతనాలుగా ఇచ్చాం. 236మంది విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి 23కోట్లు ఆర్థిక సాయం అందించాం. రాబోయే చంద్రన్న ప్రభుత్వం బ్రాహ్మణ సోదరులకు అండగా నిలుస్తుందని నేను మాటఇస్తున్నాను.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 1753.4 కి.మీ.

నిన్న నడిచిన దూరం: 16.3 కి.మీ.

136వ రోజు పాదయాత్ర వివరాలు (24-6-2023):

సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా):

సాయంత్రం

2.00 – వజ్జావారిపాలెం క్యాంప్ సైట్‌లో చర్చిఫాదర్లతో ముఖాముఖి.

4.00 – వజ్జావారిపాలెం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

4.15 – పెద్దపరియ క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.

5.00 – తిరుమలపూడి ఎస్టీ కాలనీలో ఎస్టీ సామాజికవర్గీయులతో భేటీ.

5.10 – తిరుమలపూడి దళితవాడలో స్థానికులతో మాటామంతీ.

6.00 – మాచవరంలో రైతులతో సమావేశం.

6.20 – ముమ్మాయపాలెంలో స్థానికులతో సమావేశం.

8.00 – కోనేటిరాజుపాలెంలో స్థానికులతో సమావేశం.

8.30 – మనవలి రోడ్డులో స్థానికులతో మాటామంతీ.

8.50 – మేనకూరులో స్థానికులతో మాటామంతీ.

9.10 – మేనకూరు శివారు విడిది కేంద్రంలో బస.



## మహిళలకు ఆస్థిలో సమాన హక్కు

1986లో "హిందూ వారసత్వ చట్టం"లో మార్పులు తేవడం ద్వారా తనను 'అన్నా' అని పిలిచి ఆదరించిన ఆడపడుచులకు వారి వారసత్వ ఆస్థిలో సమానహక్కుని కల్పించి 'అన్నా' అనే పదానికి నిర్వచనం చెప్పిన నాయకుడు

ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్



లోకేష్‌కి ఘన స్వాగతం పలికిన టిడిపి ఇంఛార్జ్ నెలవల సుబ్రమణ్యం, పరసారత్నం, వేనాటి సతీష్‌రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు.



## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### మొదటిసారి మంత్రిగా...

1980 అక్టోబర్ 11న మొదటిసారి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి సినిమాటోగ్రఫీ. యానిమల్ హస్బెండరీ. లైబ్రరీ, ఆర్కియాలజీ అండ్ ఆర్కీవ్స్ శాఖలు నిర్వహించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

చైతన్యరథం

# సూళ్లూరుపేట నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం

**గజమాలలు, పూలవర్షంతో యువనేతకు ఆత్మీయ స్వాగతం ◆ వెంకటగిరిలో వారంరోజులపాటు దుమ్ములేపిన పాదయాత్ర**

సూళ్లూరుపేట: వారంరోజులపాటు వెంకటగిరి నియోజకవర్గంలో దుమ్మురేపిన యువగళం పాదయాత్ర శుక్రవారం రాత్రి జననీరాజనాల నడుమ సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. భారీ గజమాలలు, బాణాసంచా మోతలతో కేరింతలు కొడుతూ సూళ్లూరుపేట ప్రజలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. 135వరోజు పాదయాత్ర నిడిగల్లు శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమై ఇనుగుంట వద్ద సూళ్లూరుపేట నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మహిళలు, యువకులు యువనేతపై పూలవర్షం కురిపించి, హారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు. వెంకటగిరి నియోజకవర్గంలో చివరిరోజు పాదయాత్రకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. యువనేత లోకేష్ పాదయాత్రకు ఆయన మేనమామనందమూరి రామకృష్ణ సంఘీభావం తెలిపారు. లోకేష్ తో కలిసి కొంతదూరం ఆయన అడుగులు వేశారు. తన మామ రామకృష్ణ రాకతో సంతోషం వ్యక్తం చేసిన యువనేత లోకేష్... కుటుంబసభ్యుల క్షేమసమాచారం తెలుసుకున్నారు. జయంపు గ్రామంలో యువనేత లోకేష్ బ్రాహ్మణులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. నిడిగల్లు నుంచి ప్రారంభమైన పాదయాత్ర పిగిలాం, కామకూరు, హస్తకవేరి, జయంపు మీదుగా ఇనుగుంట వద్ద సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. అక్కడనుంచి కొత్తపాలెంపాడు మీదుగా వజ్జావారిపాలెం విడిది కేంద్రానికి చేరుకుంది. 135వరోజు యువనేత లోకేష్ 16.3 కి.మీ. పాదయాత్ర సాగించారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1753.4 కి.మీ. మేర పూర్తయింది. 3రోజులపాటు సూళ్లూరుపేట నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగనుంది.














చైతన్యరథం

## జగన్ పాలనలో దేవాలయాల భూములకూ

# రక్షణ కరువు!

- ఆలయాల నిర్మాణం, నిర్వహణకు రాష్ట్ర బడ్జెట్ నుంచే నిధులిస్తాం!
- వేద విద్యార్థులకు కూడా నిరుద్యోగ భృతి ఇస్తాం
- నియోజకవర్గాల్లో కమ్యూనిటీహాళ్లు, అపరకర్మల భవనాలు నిర్మిస్తాం
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బ్రాహ్మణులు సహకరించాలి
- బ్రాహ్మణులతో రచ్చబండ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్



వెంకటగిరి: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో దేవాలయాల భూములకు కూడా రక్షణ కరువైందని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గం జయంపు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... వైసిపి నేతలు ఆలయాల భూములనుకూడా యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. దేవాదాయశాఖతో సంబంధం లేకుండా అర్చకులకు గౌరవవేతనం. ఆలయాల నిర్వహణకు అయ్యే ఖర్చులు ప్రభుత్వ ఖజానా నుంచే అందజేస్తాం. బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటుచేసిన తొలి ప్రభుత్వం తెలుగుదేశమే. వైసిపి ప్రభుత్వం వచ్చాక కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. బ్రాహ్మణులకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాల్సి ఉంది. పేద బ్రాహ్మణ విద్యార్థుల చదువుకు ప్రభుత్వం సహాయం చేయడం లేదు. అర్చకులకు ఐడి కార్డులు అందజేసి, తిరుమలలో దర్శనానికి చర్యలు తీసుకుంటాం.

### వేదవిద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇస్తాం!

గతంలో విదేశీవిద్య స్వయం ఉపాధి రుణాలు ఇచ్చాం. దామాషా ప్రకారం కార్పొరేషన్ కు నిధులిచ్చి బ్రాహ్మణులను పేదరికం నుంచి బయటకు తెస్తాం. అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అపరకర్మల భవనాలు నిర్మిస్తాం. అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రతినెలా యువగళం పేరుతో 3వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. వేదపాఠశాలల విద్యాభ్యాసం చేసినవారికి కూడా నిరుద్యోగ భృతి వర్తింపజేస్తాం.

నియోజకవర్గస్థాయిలో బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తాం. ఆడబిడ్డ నిధి కింద నెలనెలా 1500 ఇస్తాం. పేద ఆడబిడ్డలకు పెళ్లికానుక ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. గుడి స్థాయిని బట్టి రాష్ట్రబడ్జెట్ నుంచే నిర్వహణకు నిధులిస్తాం.

### పాతబీహార్‌ను తలపిస్తున్న పరిస్థితులు

ఈరోజు పేపరు తెరిస్తే దాడులు, హత్యలు, కిడ్నాప్ లు, మానభంగాలు కనపడుతున్నాయి. రాష్ట్రంలో పరిస్థితులు పాత బీహార్ ను తలపిస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగిత 3రెట్లు పెరిగింది. ప్రజలందరినీ ఒకటే కోరుతున్నా

ఈ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి, రాష్ట్రాన్ని నెం.1 చేసేందుకు అందరూ సహకరించాలి. బాబుగారు అంటే బ్రాండ్, ఆయన సిఎంగా ఉన్నపుడు పెద్దఎత్తున ఐటి, పరిశ్రమలను తెచ్చారు. 2014-19 నడుమ రాష్ట్రంలో 6లక్షలమందికి ఉద్యోగాలిచ్చినట్లు అసెంబ్లీ సాక్షిగా ఈ ప్రభుత్వమే ఒప్పకుంది. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే బాబు గారి లక్ష్యం. ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి ద్వారా 20లక్షల ఉద్యోగాలు తెస్తాం.

### రచ్చబండ కార్యక్రమంలో బ్రాహ్మణులు మాట్లాడుతూ....

అపర కర్మలు నిర్వహించడానికి భవనాలు లేక ఇబ్బంది పడుతున్నాం. నియోజకవర్గానికి ఒక భవనం కడితే ఉపయోగంగా ఉంటుంది. జగన్ పాలనలో పురోహితులకు గౌరవ వేతనం అందడం లేదు. కొంత మందికి మాత్రమే నామ మాత్రంగా అందుతుంది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కార్పొరేషన్ నుండి బ్రాహ్మణ విద్యార్థుల చదువు కోసం సహాయం అందడం లేదు. వేద పాఠశాలల్లో అభ్యసించిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదు. ఉద్యోగాలు కూడా రావడం లేదు. సర్టిఫికేట్లు ఉన్నా ఉపయోగం లేక వేద విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జగన్ పాలనలో పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్య, బ్రాహ్మణ ఆడ పిల్లల పెళ్లిళ్లకు సహాయం అందడం లేదు.

బ్రాహ్మణుల పై దాడులు పెరిగాయి. మమ్మల్ని కాపాడటానికి ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చెయ్యాలి. దేవుడు మాన్యం కి పట్టాలు లేక అన్యాక్రాంతం అవుతుంది. గుడి పేరు మీద పట్టా ఇస్తే నిర్వహణ ఖర్చులకి ఉపయోగంగా ఉంటుంది. అర్చకులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. తిరుమల లో దర్శన అవకాశం కల్పించాలి. దాతలు గుడులు కడుతున్నారు. కానీ అర్చకులకు కనీస వేతనం లేక ఇబ్బంది పడుతున్నాం. దూప, దీప, నైవేద్యం కోసం కూడా ఇబ్బంది పడుతున్న అనేక ఆలయాలు ఉన్నాయి.











చైతన్యరథం

# జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీలు వివక్షకు గురవుతున్నారు





## పిగిలాం గ్రామ ఎస్టీ సామాజికవర్గ ప్రజలు

వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం పిగిలాం గ్రామ ఎస్టీ సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలోని ఎస్టీ కాలనీలో స్థలం కొరత ఉంది. కుటుంబాలు ఎక్కువ ఉండడంతో గుడిసెల్లో నివాసముంటున్నారు. హౌసింగ్ పథకం ద్వారా ఎస్టీలకు 50 ఇళ్లను మంజూరు చేయాలి. మా కాలనీలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. ఇంటింటికీ నీటి కుళాయి ఇప్పించాలి. కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలి. మా కాలనీలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతుల రావడంతో సరిగా విద్యుత్ సరఫరాలేదు. సమస్యను పరిష్కరించాలి. ఎస్టీలకు నామినేటెడ్ పదవులు ఇప్పించి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీలు వివక్షకు గురవుతున్నారు. ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన హక్కులను వైసిపి ప్రభుత్వం హరిస్తోంది.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.5,355కోట్లను దారిమళ్లించి ఎస్టీ సంక్షేమానికి పాతరేశాడు.సెంటుపట్టా పథకం వైసిపి నేతలు దోచుకోవడానికే తప్ప పేదప్రజలకోసం కాదు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పిగిలాం ఎస్టీ కాలనీలో అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం.కాలనీలో ప్రతి ఇంటికి కుళాయి అందజేసి, తాగునీటి సమస్య లేకుండా చేస్తాం.సిసి రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## పిగిలాం గ్రామ ప్రజలు

వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం పిగిలాం గ్రామ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంమీదుగా వెళ్లే తెలుగుగంగ బ్రాంచ్ కెనాల్ పెండింగ్ లో ఉంది, పూర్తి చేయాలి. పిగిలాం నుండి జార్లపాడు వెళ్లే రహదారిని తారు రోడ్డుగా మార్చాలి.జార్లపాడు చెరువుకు నీరు ఇచ్చేందుకు టీడీపీ ప్రభుత్వం సర్వే చేసింది.ప్రభుత్వం మారడంతో ఈ చెరువుకు నీరు ఇచ్చే అంశం మూలనపడింది.పిగిలాం చెరువు రెండు తూములు పాడైపోయాయి, వాటి స్థానంలో కొత్తవి వేయాలి.గత ప్రభుత్వంలో కొన్నిచోట్ల సీసీ రోడ్లు వేశారు, మిగిలినవి కూడా పూర్తిచేయాలి.విద్యుత్ లైన్లను ఆధునీకరించాలి.పిగిలాం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చిన్న చెరువు కట్టమీదుగా తారురోడ్డు నిర్మించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను నిర్వీర్యం చేశారు.గ్రామపంచాయితీల అభివృద్ధికి కేంద్రం మంజూరుచేసిన 8,600 కోట్లు దారిమళ్లించారు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 30లక్షల ఎల్.ఈ.డీ వీధిదీపాలు ఏర్పాటు చేశాం.మేం అధికారంలోకి వచ్చాక పిగిళం నుండి జార్లపాడు కు తారురోడ్డు నిర్మిస్తాం.జార్లపాడు చెరువును నీటిసరఫరాకు చర్యలు తీసుకుంటాం.సీసీరోడ్లు, ఎల్ ఈడి వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## పిగిలాం గ్రామ దళితులు

వెంకటగిరి నియోజకవర్గం పిగిలాం గ్రామ ఎస్సీ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామం ఎస్సీ కాలనీలో 2వేల మంది జనాభా ఉన్నారు.మాకు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి, రక్షిత నీరు అందించాలి.ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అంకిశెట్టిగుంట చెరువుకు మరమ్మతులు చేయించాలి.గ్రామంలో దళితులకు 30 పక్కా ఇళ్లు అందించాల్సి ఉంది.మా కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలి.దళితులకు రాజకీయ ప్రాధాన్యతనిచ్చి నామినేటెడ్ పదవులు కేటాయించాలి.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకు మాత్రమే ఖర్చు పెట్టాలి.గత పాలనలో ఎస్సీలకు సబ్సిడీ లోన్లు వచ్చేవి. నేడు రావడం లేదు. ఎస్సీలకు సబ్సిడీ లోన్ ద్వారా గొర్రెలు, గేదెలు అందించాలి.చర్మకారులకు మీరు అధికారంలోకి వచ్చాక లోన్లు అందించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డికి దళితుల ఓట్లపై తప్ప వారి సంక్షేమంపై శ్రద్ధలేదు.వైసిపి అధికారంలోకి వచ్చాక రూ.28,147 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని ద్రోహం చేశారు.గత ప్రభుత్వంలో ఎస్సీలకోసం అమలుచేసిన 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేశాడు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేసి స్వయం ఉపాధి రుణాలు అందజేస్తాం.అర్హులైన దళితులందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. ఎస్సీ కాలనీలో సీసీరోడ్లు, వీధిలైట్లు, కరెంటు లైన్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.మీకోసం పనిచేసే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించండి.

## హస్తకవేరి గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం హస్తకవేరి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామ దళితవాడలో సీసీరోడ్లు కొన్ని పెండింగ్ ఉన్నాయి. వాటిని పూర్తిచేయాలి.మా గ్రామంలో తెలుగుగంగ కాలువకు రూ.1కోటి మంజూరు చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది.మా గ్రామంలో దళితవాడ, అరుంధతివాడ, ఎన్.ఎల్.కండ్రిగలకు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించాలి.ఎన్.ఎల్.కండ్రిగలో నిమ్మతోటలకు వెళ్లే దారి చెరువుకట్టమీద వేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.హస్తకవేరిలో పొలాలకు వెళ్లడానికి సరైన రహదారులు వేయించాలి.రైతులు సాగుచేస్తున్న పొలాలను ఫారెస్ట్ ఆఫీసర్లు అడ్డుకుంటున్నారు, సమస్యను పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డికి దోచుకోవడం, దాచుకోవడంపై తప్ప ప్రజాసమస్యలపై శ్రద్ధలేదు.గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధులు లేకుండా చేసి దివాలా తీయించారు. మేం అధికారంలోకి వచ్చాక హస్తకవేరి గ్రామంలో పెండింగ్ పనులన్నీ పునఃప్రారంభిస్తాం.అవసరమైన ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మిస్తాం. ఇంటింటికీ తాగునీటి కుళాయి ద్వారా నీరు అందిస్తాం.రైతులకు ఫారెస్టు అధికారులనుంచి వేధింపులు నిలువరిస్తాం.

## కొత్తపాలెంపాడు గ్రామస్తులు

సూళ్లూరు పేట నియోజకవర్గం కొత్తపాలెంపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గత ప్రభుత్వంలో మా గ్రామంలోని అరుంధతీవాడకు ఇళ్లను మంజూరు చేస్తే, వైసీపీ ప్రభుత్వం వచ్చి వాటిని రద్దు చేసింది. మాకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.చెరువు దగ్గరున్న ఇరిగేషన్ ట్యాంకును సమ్మర్ స్టోరేజ ట్యాంకుగా మార్చాలి.మాతమ్మ అమ్మవారి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించాలి.రైతులకు సాగునీరు అందించాలి.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

దళితులకు పథకాల అమలులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వివక్ష చూపడం దారుణం.సెంటుపట్టా పేరుతో 7వేల కోట్లు దోచుకున్న వైసిపి నాయకులు, అవి కూడా తమ పార్టీ వారికే ఇచ్చుకున్నారు.మేం అధికారంలోకి వచ్చాక అరుంధతివాడలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం.ఇరిగేషన్ ట్యాంకును సమ్మర్ స్టోరేజ ట్యాంకుగా మార్చి తాగునీటి సమస్య పరిష్కరిస్తాం.మాతమ్మ దేవాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.







చైతన్యరథం

## జగన్ రక్షణ కోసమే

# 'సురక్ష' పేరుతో కొత్త వేషం

- సురక్ష కార్యక్రమం వైసీపీ నేతలు, కార్యకర్తల రక్షణ కోసమే
- నాలుగన్నరేళ్లలో దిక్కుమాలిన పథకాలతో కోటిన్నరమందికి తీరని అన్యాయం
- ఇప్పుడు సిగ్గు లేకుండా సురక్షం, సుభిక్షం అంటున్నారు



సురక్షితమైన ప్రదేశం నుంచి జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏనాడూ రాష్ట్రం, ప్రజలు సురక్షితంగా ఉన్నది లేదు.. ఇప్పుడు ఆయన ప్రారంభించిన సురక్ష కార్యక్రమం కూడా వైసీపీ నేతలు, కార్యకర్తల రక్షణకేగానీ, ప్రజల రక్షణ కోసం కాదని ఎద్దేవా చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలు ఛీకొట్టడంతో, చేసేది లేక సురక్ష పేరుతో జగన్ కొత్తవేషం కట్టారన్నారు. సురక్ష కార్యక్రమం జగన్, ఆయన పార్టీ నేతలు, కార్యకర్తల రక్షణ కోసమే గానీ ప్రజల రక్షణ కోసం కాదన్నారు. గతంలో కూడా జగన్ గడప గడపకు ప్రభుత్వమనే కార్యక్రమాన్ని ప్రకటించారు. గడప గడపకు వైసీపీ అంటే ప్రజలు తంతారన్న భయంతో, పార్టీ పేరు తీసేసి ప్రభుత్వం పేరు పెట్టారు. గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో తన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు ప్రభుత్వాధికారులు, ఇతరత్రా సిబ్బందిని పంపితే ప్రజలు ఏమీ అనరులే అని భావించారు. కానీ జగన్ అనుకున్నది జరగలేదు. ప్రభుత్వమైనా, ఎమ్మెల్యేలు, మంత్రులైనా ఎవరైనా తమకు ఒకటేనని ప్రజలు వెంటపడి తరిమారు. వైసీపీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ గ్రామాల్లోకి రావొద్దని నిరసనలు వ్యక్తం చేశారు. తాను అనుకున్న పాచిక పారక పోవడంతో ఇప్పుడు ప్రజల్ని మరలా కొత్తగా వంచించడానికి సురక్ష పేరుతో కొత్తవేషం కట్టారు. జగన్ తన రక్షణ కోసమే సురక్ష కార్యక్రమం తీసుకొచ్చాడు తప్ప ప్రజల రక్షణ కోసం కాదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్‌ను, ఆయన ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలతో ఉన్నారు. ల్యాండ్, శాండ్, మైన్, వైన్, నీళ్లు, గాలి ఇలా దేన్నీ వదలకుండా జగన్ అండ్ కో దోచేస్తున్నారు. వారి దోపిడీదెబ్బకు పంచభూతాలే రాష్ట్రం నుంచి మాయమయ్యాయని ఆనందబాబు అన్నారు

### నాలుగేళ్లలో కోటిన్నర మందికి అన్యాయం

దిక్కుమాలిన పథకాల పేరుతో గత నాలుగేళ్లలో కోటిన్నరమందిని సీఎం జగన్ మోసగించారని ఆనందబాబు అన్నారు. విద్యుత్ బిల్లు ఎక్కువైందని, వ్యవసాయభూమి ఉందని, నాలుగు చక్రాల వాహనాలున్నాయని రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారు. అమ్మఒడి పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే, అందరికీ రూ.15వేలు ఇస్తానన్న జగన్, ముఖ్యమంత్రి అయ్యాక ఇంటికి ఒక్కరికే ఇస్తానని మెలికపెట్టారు. ఒకసంవత్సరం పూర్తయ్యాక రూ.15వేలను రూ.14వేలకు, చివరకు రూ.13వేలకు తగ్గించారు. రాష్ట్రంలో 84లక్షల మంది విద్యార్థులుంటే, కేవలం 44లక్షల మందికే అమ్మఒడి ఇస్తూ తల్లుల్ని వంచించాడు. వాహనమిత్ర పథకం పేరుతో 8.5 లక్షల మంది డ్రైవర్లకు అన్యాయం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాల్సిన ఉచితవిద్యుత్‌కు మంగళం పాడేశారు. 35లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు జగన్ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ అవకాశాన్ని కోల్పోయాయి. అలానే రైతుభరోసాకు కోతలు పెట్టి, 15లక్షల మంది రైతులకు అన్యాయం చేశారు. వసతిదీవెన అంటే చదువుకునే పిల్లలకు హాస్టల్ సౌకర్యం కల్పించడం. ఆ విధమైన ఏర్పాటు ఎప్పటినుంచో ఉంది. కానీ జగన్ వచ్చాక అమ్మఒడి సొమ్ము అందిన కుటుంబంలో ఎవరైనా హాస్టల్లో ఉండి చదువుకునేవారుంటే, వారికి వసతి దీవెన ఆర్థిక సాయం లేకుండా చేశారు. ఇంటర్ విద్యార్థులకు వసతి దీవెన, మధ్యాహ్న భోజనం తీసేశారు. చేనేత కార్మికులకు మగ్గం ఉంటేనే సాయమని చెప్పి, 2.50 లక్షల మంది నేతన్నలకు అన్యాయం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనారిటీలకు, కాపులకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఆయా వర్గాలకు ఇతోధికంగా ఆర్థిక సాయం చేశారు. ఆయా కార్పొరేషన్ల ద్వారా టీడీపీ ప్రభుత్వం కోటి 95 లక్షలమందికి స్వయం సహాయక రుణాలు అందించింది. జగన్మోహన్ రెడ్డి ఆయా కార్పొరేషన్లన్నీ రద్దుచేసి తీరని అన్యాయం చేశారు. గృహనిర్మాణ రంగంలో భాగంగా టీడీపీ ప్రభుత్వం పేదల కోసం ప్రకటించిన ఇళ్లను రద్దు చేశారు. గృహ నిర్మాణరంగం పథకాలకు సంబంధించి 4ఏళ్లలో 5లక్షలమందికి అన్యాయం చేశారు. టీడీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు పెళ్లికానుక కింద పెళ్లి సమయంలో ఆర్థిక సాయం అందిస్తే, నాలుగన్నరేళ్లలో జగన్ ఎవరికీ నాలుగు రూపాయలు ఇచ్చింది లేదు. జగన్ ప్రజలకు ఇచ్చేదాని కంటే వారికి చేసిన అన్యాయమే ఎక్కువ. ప్రజలు స్వేచ్ఛగా బతికే అవకాశం లేకుండా చేసి, చివరకు పథకాల్లో మోసగించి, అది చాలదన్నట్లు తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఆనందబాబు అన్నారు. మూడు రాజధానులు అని చెప్పి అమరావతికి భూములిచ్చిన వారిని రోడ్డున పడేశారు. ఒక్క రాజధానిలో ఒక్క ఇటుక పెట్టని అసమర్థ ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానులు కడతారా? అబద్ధాలు, మోసాల్లో జగన్ దిట్ట. చిన్నపిల్లల మనసుల్లో కూడా రాజకీయ విషబీజాలు నాటేలా మాట్లాడతారు. ఉదయం లేస్తే అబద్ధాలు చెబుతూ, ప్రజల్ని వంచించాలని చూస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులుపెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ వైసీపీ అనుబంధ విభాగంగా పనిచేస్తోంది. రాష్ట్రం గంజాయి, మాదక ద్రవ్యాలకు కేంద్ర బిందువుగా మారిందంటే జగన్ నిర్వాకం వల్లే అన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా, మాదక ద్రవ్యాలు పట్టుబడినా ఏపీ పేరే వినిపిస్తుంటే, డీజీపీ మాత్రం సిగ్గు లేకుండా, అంతా బ్రహ్మాండంగా ఉందని చెబుతున్నారని మండిపడ్డారు. ఆడపిల్లలపై అత్యాచారా లు, భూకబ్జాలు, దోపిడీలు, చిన్నారుల్ని తగలబెట్టడమేనా శాంతి భద్రతలు భేషుగ్గా ఉండటమంటే అని ప్రశ్నించారు.

### జగన్ కొత్త ఎత్తుల్ని ప్రజలు పసిగడుతున్నారు

జగన్ ప్రకటించిన 'సురక్ష' కార్యక్రమం తన రక్షణ, తన పార్టీ నేతలు, కార్యకర్తల రక్షణ కోసమే గానీ ప్రజలకోసం కాదనే విషయాన్ని ప్రజలు కూడా పసిగట్టారన్నాని ఆనంబాబు అన్నారు. ప్రజాగ్రహం నుంచి తప్పించుకోవడానికి జగన్ ఇలాంటి కొత్తకొత్త ఎత్తులు ఎన్నివేసినా ఉపయోగం లేదన్నారు. ప్రజలనుంచి కొల్లగొట్టిన లక్షల కోట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న జగన్ కుయుక్తుల్ని ప్రజలు పసిగట్టారు. తగిన సమయంలో తగిన విధంగా జగన్మోహన్ రెడ్డికి, ఆయన ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆనంద్ బాబు స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో అరాచకాలు, దుర్మార్గాలకు అంతే లేకుండా పోయింది

వైసీపీ దొంగల దోపిడీ వ్యవహారం పతాకస్థాయిలో సాగుతుంటే, మరోపక్క రాష్ట్రంలో జరిగే అరాచకాలు, దుర్మార్గాలకు అంతే లేకుండా పోయిందని ఆనందబాబు విమర్శించారు. ఆఖరికి సొంతపార్టీ ఎంపీ కుటుంబ సభ్యులకే రక్షణ కల్పించలేని దుస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారు. మహిళలు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. తన అక్కను ఏడిపించవద్దని చెప్పిన పాపానికి 15ఏళ్ల బాలుడిని పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఏలూరులో యువతిపై యాసిడ్ దాడి చేశారు. ఆడపిల్లలు స్వేచ్ఛగా తిరగడానికి గజగజ వణికిపోతున్నారు. రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలూ వారి ఇళ్లల్లో కూడా సురక్షితంగా లేని దుస్థితి తీసుకొచ్చిన జగన్ ఏముఖం పెట్టుకొని సురక్ష కార్యక్రమం ప్రకటించారో సమాధానం చెప్పాలన్నారు.

---

# రేపు గుంటూరులో ఎన్టీఆర్ గ్రంథాలపై 'సమాలోచన'

ఎన్టీఆర్ శతజయంతి వేడుకల సందర్భంగా గత ఏప్రిల్, మే నెలల్లో ఆవిష్కరించిన మూడు గ్రంథాలపై సమాలోచన పేరిట సమగ్ర అవగాహన సదస్సును ఈ నెల 25వ తేదీన గుంటూరులోని సూర్యదేవర కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్, వెబ్‌సైట్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో ఏప్రిల్ 28న, మే 20న నిర్వహించిన రెండు సభలలో – నందమూరి తారకరామారావు శాసనసభ ప్రసంగాలు, నందమూరి తారకరామారావు చారిత్రక ప్రసంగాలు, శకపురుషుడు-పేరిట మూడు గ్రంథాలను ఆవిష్కరించారు. వీటిపై సమాలోచన పేరిట సమగ్ర అవగాహన సదస్సును ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరులోని సూర్యదేవర కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భావజాలం, సిద్ధాంతాలు, ఆచరణ-రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలపై అవి చూపించిన ప్రభావంపై ఇష్టాగోష్టి జరుగుతుంది. ఈ 3 గ్రంథాలలోని అంశాలపైన, అదే విధంగా ఎన్.టి. రామారావు సినీ, రాజకీయ, సామాజిక జీవితానికి సంబంధించిన అంశాలపైనా వక్తలు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రములో పార్లమెంట్ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రులు మాకినేని పెదరత్తయ్య, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ప్రముఖ రచయితలు డాక్టర్ పాపి నేని శివశంకర్, డాక్టర్ బూసురుపల్లి వెంకటేశ్వర్లు,కాపూరి సత్యనారాయణ, తెలుగు దేశంపార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ బాధ్యులు కోవెలమూడి రవీంద్ర (నాని), సీనియర్ జర్నలిస్టులు భగీరథ, విక్రమ్‌పూల, కాట్ర గడ్డ రామకృష్ణప్రసాద్, వన్నాల సత్యనారాయణ మూర్తి పాల్గొంటారు. దాదాపు 500 మందికి పైగా పాల్గొనే ఈ కార్యక్రమం.. ఎన్టీఆర్ సిద్ధాంతాలు, ఆశయాలు, తెలుగు జాతికి ఆయన చేసిన విలువైన సేవలను తెలియపర్చడమే లక్ష్యంగా నిర్వహించనున్నారు.

చైతన్యరథం

# శ్రీవాణి ట్రస్ట్ సొమ్ములు పక్కదారి

- టీటీడీ లెక్కల ప్రకారమే నాలుగేళ్లలో భక్తుల నుంచి వచ్చింది రూ.1500 కోట్లు
- శ్వేతపత్రం లెక్క రూ.860 కోట్లే మిగిలిన సొమ్ము ఏమయింది
- రూ.300, రూ.500 టిక్కెట్లు ఆన్ లైన్లో, రూ.10వేల టిక్కెట్లకు మాత్రం నగదు చెల్లింపులు మాత్రమేనా
- 10 వేల రూపాయల టిక్కెట్లను అంగడిసరుకుగా మార్చారు
- భక్తుల నుంచి తీసుకున్న సొమ్మును ఇతర రాష్ట్రాలకు ఇవ్వడమేంటి?
- టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి

ప్రపంచ ప్రఖ్యాత తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), జగన్మోహన్‌రెడ్డి పాలనలో పూర్తిగా మసకబారిందని, దాని పనితీరుపై రోజురోజుకీ విమర్శలు, భక్తుల ఆగ్రహావేశాలు ఎక్కువవుతున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక టీటీడీ ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్ట్‌కు భక్తులు ఇచ్చేసొమ్ము పక్క దారి పడుతోందన్నారు. రూ.300, రూ.500 టిక్కెట్లను ఆన్ లైన్లో విక్రయిస్తున్న టీటీడీ, 10వేల రూపాయల టిక్కెట్ల ను వేరుగా నగదు చెల్లింపులకు అమ్మడం ఏమిటని ప్రశ్నిం చారు. 23-09-2019వ సంవత్సరం సెప్టెంబర్ 23వ తేదీన టీటీడీ ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్ట్ ద్వారా స్వామి వారి దర్శనం టిక్కెట్ల క్రయవిక్రయాలు జరుపుతోంది. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా స్వామివారి దర్శనాలు కల్పిస్తామని చెప్పిన టీటీడీ ఆఫ్‌లైన్లో నగదు చెల్లింపులపై విచ్చలవిడిగా దర్శనం టిక్కెట్లు విక్రయిస్తోంది. సామాన్యభక్తులకు రూ.300కు ఇచ్చే దర్శనం టిక్కెట్లను 2నెలల ముందే ఆన్ లైన్లో విక్రయిస్తున్నారు. కానీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయల టిక్కెట్ కొనే భక్తులకు మాత్రం ఆన్‌లైన్ చెల్లిం పు విధానం లేకుండా నేరుగా నగదు తీసుకుంటున్నారు. అన్ని విభాగాలు వాటివాటి కార్యకలాపాలను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా నిర్వహిస్తుంటే, జగన్ ప్రభుత్వంలో టీటీడీ శ్రీవాణిట్రస్ట్ ముసుగులో రూ.10వేల నగదు ఎందు కు తీసుకుంటోంది? ఆ విధంగా వచ్చిన డబ్బంతా ఎటు పోతోందని ఉమా ప్రశ్నించారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 4ఏళ్ల లో రూ.1500 కోట్లు వస్తే, శ్వేతపత్రంలో రూ.860 కోట్లే ఉన్నాయని చెప్పిన టీటీడీ, మిగిలిన సొమ్మును ఎటుమళ్లిం చింది? రాష్ట్రంలోని దేవాలయాల్ని బాగ ుచేస్తామని భక్తుల నుంచి డబ్బుతీసుకొని, ఆ సొమ్మును ఇతర రాష్ట్రాలకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రూ.1500కోట్ల వరకు ట్రస్ట్‌కు వచ్చి ఉంటే,కేవలం రూ.860కోట్లే ఉన్నాయని ఎలాచెబుతారు? మిగిలిన సొమ్ము మొత్తం తాడేపల్లిలోని జగన్ దేవస్థానానికి వెళ్లిందా? శ్రీవాణిట్రస్ట్ ద్వారా టీటీడీ హిందూ ధర్మం కోసమే పనిచేస్తోందా.. లేక ఇతరమతాల కోసమా అన్న సందేహం భక్తులు, మఠాధిపతుల్లో ఉంది. నగదు చెల్లింపు లకు టిక్కెట్లు విక్రయిస్తే జవాబుదారీ తనం ఎంతవరకు ఉంటుందో టీటీడీ సమాధానం చెప్పాలన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా విక్రయించే 10వేలరూపాయల టిక్కెట్లను టీటీడీ అంగడి సరుకుగా మార్చింది. విమానాశ్రయాల్లో, రైల్వే స్టేషన్లలో వాటిని విక్రయిస్తూ, తిరుమల క్షేత్ర పవిత్రతను మంట గలుపుతోంది. శ్రీవాణి ట్రస్ట్ కార్యకలాపాలపై టీటీడీ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రం మొత్తం అవాస్తవాలతో నిండిపోయింది. 10వేల రూపాయల టిక్కెట్లు రోజుకి 1000 విక్రయిస్తున్నామని టీటీడీ గతంలో చెప్పింది. ఆ లెక్కన సంవత్సరానికి రూ.365 కోట్ల చొప్పున ట్రస్ట్ ఏర్పడిన నాటినుంచి నేటి వరకు (4ఏళ్లలో) దాదాపు రూ.1500 కోట్లు రావాలి. కానీ టీటీడీ విడుదలచేసిన శ్వేతపత్రంలో సదరు విభాగం తమవద్ద రూ.860కోట్లు మాత్రమే ఉన్నాయని చెబుతోం ది. మిగిలిన సొమ్ము ఎటు పోయిందో టీటీడీ చైర్మన్ సమాధానం చెప్పాలి. జీర్ణావస్థ లోఉన్న ఆలయాల్ని బాగుచేయటం శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేయడం వెనకున్న ప్రధాన ఉద్దేశం. కానీ రాష్ట్రంలో జీర్ణా వస్థలోఉన్న ఆలయాల్ని వదిలేసి తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని ఆలయాల బాగోగులకు టీటీడీ నిధులు విడుదల చేయడ మేంటి? రాష్ట్రంలోని దేవాలయాల్ని బాగు చేస్తామని భక్తుల నుంచి సేకరించిన సొమ్మును ఇతర రాష్ట్రాలకు ఎందుకు మళ్లించారని ఉమా నిలదీశారు.

## పింక్ డైమండ్ పేరుతో దుష్ప్రచారం

గతంలో పింక్ డైమండ్ పేరుతో అప్పటి టీడీపీ ప్రభుత్వం పైనా, చంద్రబాబుపైనా దుష్ప్రచారం చేశారు. స్వామివారి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని జగన్మోహన్ రెడ్డి, విజయసాయిరెడ్డి దుష్ప్రచారంచేశారు. ఆ పింక్ డైమండ్ ఎక్కడుందో, ఒకవేళ లేకపోతే ఏమైందో జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పింక్ డైమండ్‌పై తాము న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తే సమాధానం చెప్పకుండా కోర్టు నుంచి పిటిషన్ ఎందుకు వెనక్కుతీసుకున్నారో కూడా ప్రజ లకు చెప్పాలి.అధికారంలోకి రావడానికే జగన్, ఆయన పార్టీ వేంకటేశ్వరస్వామి ప్రతిష్టని దుర్వినియోగంచేసింది. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటినా గతంలో విషప్ర చారంచేసిన పింక్ డైమండ్, ఇతరనగలు ఎక్కడున్నాయో ఎందుకు తేల్చలేకపోయారని ఉమా ప్రశ్నించారు.

## సామాన్యులకు వెంకన్న దర్శనం దుర్లభం

జగన్ హయాంలో వెంకన్నస్వామి దర్శనం డబ్బున్నవారికే తప్ప, సామాన్యులకు దక్కడం లేదన్నారు. జగన్ అవినీతి పాలన తిరుమల వెంకన్నస్వామి దర్శనాన్ని కూడా భక్తుల కు దూరం చేసింది. స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలు, తిరుమలకొండపై భక్తుల వసతిసౌకర్యాల ధరల్ని టీటీడీ దారుణంగా పెంచేసింది. స్వామివారి లడ్డూప్రసాదం ధర ను రూ.25ల నుంచి రూ.50కు పెంచారు. రూ.200లు ఉండే గది అద్దెని రూ.1700లకు పెంచారు. భక్తులకు నాణ్యమైన ఉచిత మంచినీటిని అందించాల్సిన టీటీడీ నీళ్లబాటిల్ ధరను కూడా రూ.40కి పెంచింది. కల్యాణ లడ్డూ ధరని రూ.100నుంచి రూ.200కు పెంచారు. తిరుమలకొండకు వచ్చే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దుర్లభంగా మార్చారు. దర్శనం ముసుగులో జరిగే అక్ర మాలకు అంతులేకుండా పోయింది. వెంకన్నస్వామి దర్శ నం డబ్బున్నవారికే తప్ప, సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిందని బొండా ఆరోపించారు.

## భక్తులు ఇచ్చిన సొమ్మును పక్క రాష్ట్రాలకు పంచే అధికారం ఎవరిచ్చారు?

రూ.130కోట్లతో రాష్ట్రంలోని ఆలయాల జీర్ణోద్ధరణ పనుల్ని సంప్రస్థ అనే ఫౌండేషన్‌కు టీటీడీ అప్పగించిందని ఉమా తెలిపారు. ఆ సంస్థకు ఉన్న అర్హతలేమిటి.. దాని పుట్టు పూర్వోత్తరాలు ఏమిటో ప్రజలకు చెప్పకుండా ఏకపక్షంగా భక్తుల సొమ్మును ఆ సంస్థకు ఎలా అప్పగిస్తారన్నారు. పక్క రాష్ట్ర మంత్రి ఇటీవల మాట్లాడుతూ, టీటీడీ చైర్మన్ అడగ్గానే అడిగినంత డబ్బు ఇచ్చారని చెప్పారు. తిరుమల స్వామివారి సొమ్మును, భక్తుల సొమ్మును ఇష్ట మొచ్చినట్టు పక్కరాష్ట్రాల్లో పంచే అధికారం టీటీడీ చైర్మన్‌కు ఎవరిచ్చారు? రాష్ట్రంలో అనేకఆలయాలు శిథిలావస్థలో ఉండి, వాటిని నమ్ముకొని బతికే అర్చకుల కుటుంబాలు తిండిలేక అవస్థలు పడుతుం టే, టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి స్వామివారి సొమ్మును ఇతర రాష్ట్రాలకు ఎలాకేటాయిస్తాడు? వై.వీ.సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, ముఖ్యమంత్రి జగన్ టీటీడీకి కేవలం ట్రస్టీలు మాత్రమే.. వారే సర్వం..సర్వస్వం కాదని ఉమా స్పష్టం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమగ్ర చారణ జరిపించాలి

గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు స్వామివారి దర్శనా నికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాఫీలు, టీలు, టిఫిన్లు అందించేవారు. టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించేది.. ఆఖరికి చిన్నపిల్లలకు ఉచితంగా నాణ్యమైన పాలను అం దించేవారు..కానీ జగన్ వచ్చాక భక్తులకు మంచినీళ్లు కూడా దొరకడం లేదని ఉమా విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం టీటీడీకి భక్తులుఇచ్చే ప్రతిరూపాయి బ్యాంకుల్లో జమచేసేలా ఏర్పాటు చేసింది. రూపాయి కూడా దుర్విని యోగం కాకుండా భక్తుల సొమ్మును,స్వామివారి సొమ్మును సక్రమంగా సత్కార్యాలకు వినియోగించేది. ఈ ప్రభుత్వం లో మాదిరి నేరుగా డబ్బు తీసుకోవడం,ఆ సొమ్మును ఇతర రాష్ట్రాలకు పంపించడం లాంటివి జరగలేదు. టీటీడీ కేం ద్రంగా స్వామివారికి భక్తులు ఇచ్చేసొమ్మును ఎలాఖర్చు పెడుతున్నారో, దేనికిఖర్చుపెట్టారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. తక్షణమే టీటీడీ నిధుల వ్యయంపై కాగ్ వంటి సంస్థ,లేదా ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలతో ముఖ్యమంత్రి సమగ్ర దర్యాప్తు జరిపించాలి. టీటీడీ చర్యల్ని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులుపెట్టి వేధిస్తారా? డబ్బిచ్చిన భక్తులు తమసొమ్ము దేనికో వినియోగిస్తున్నారని ప్రశ్నించకూడ దా? సామాన్య భక్తులపై కేసులు పెట్టిస్తున్న సుబ్బారెడ్డి, గతంలో పింక్ డైమండ్‌పై మాట్లాడిన విజయసాయిరెడ్డిపై కూడా అలానే కేసులు పెట్టించగలరా? తిరుమల వెంకన్న స్వామితో పెట్టుకున్నవారు ఎవరూ బతికిబట్టకట్టిందిలేదు. గతంలో ఏడుకొండల్ని ఐదుకొండలు చేస్తామన్నవారు పంచభూతాల్లో కలిసిపోయారు. టీటీడీ ఇప్పటికైనా శ్రీవాణిట్రస్ట్‌కు భక్తులుఇచ్చే విరాళాల వివరాల్ని, భక్తుల వివరాల్ని ఆన్ లైన్లో పెట్టాలని ఉమా డిమాండ్ చేశారు.

## సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి జగన్ ఏ ధర్మం ప్రకారం స్వామివారి సొమ్మును ఖర్చుపెడుతున్నారు?

వేంకటేశ్వరస్వామిపై భక్తిశ్రద్ధలు, గౌరవ మర్యాదలు లేని టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి జగన్ ఏ ధర్మం, ఏ నిబంధనల ప్రకారం స్వామివారి సొమ్మును ఖర్చు పెడుతున్నా రో ప్రజలకు సమాధానం చెప్పాలని బొండా ఉమా డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామివారంటే టీటీడీ చైర్మన్‌కు,ముఖ్య మంత్రికి ఏ మాత్రం భక్తిశ్రద్ధలు లేవు. ముఖ్యమంత్రి సతీసమే తంగా ఏనాడూ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించలేదు. ఆగమశాస్త్ర నియమ నిబంధనల ప్రకారం భార్య ఉండగా భర్త ఒక్కడే స్వామివారికి బట్టలు సమర్పించ కూడదు.కానీ ముఖ్యమంత్రి అందుకు విరుద్ధంగా ప్రవర్తించి,ధర్మాన్ని,మతా చారాన్ని మంటగలిపాడు. తన అహంకారపూరిత చర్యలతో హిందువుల మనోభావాల్ని తీవ్రంగాదెబ్బతీస్తున్నారు. వేంకటే శ్వరస్వామి దర్శనానికివచ్చే అన్యమతస్తులుఎవరైనా ముందు డిక్లరేషన్ ఇచ్చా కే దర్శనానికి వెళ్లాలి. తరతరాల నుంచి వస్తున్న ఆ నిబంధనను అనుసరించి దివంగత మాజీప్రధాని ఇందిరా గాంధీ, సోనియాగాంధీ, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వంటివారు డిక్లరేషన్ ఇచ్చాకే స్వామివారిని దర్శిం చుకున్నారు. కానీ జగన్ మాత్రం తాను ఏమనుకుంటే అదే ధర్మం.. అదే నిబంధన అన్నట్టు అహంకారంతో వ్యవహరిస్తున్నారని ఉమా మండిపడ్డారు.



### ఏం అర్హత ఉందని ధర్మారెడ్డిని టీటీడీ ఈవోగా కొనసాగిస్తున్నారు

టీటీడీ ఈవో ధర్మారెడ్డికి ఏం అర్హత ఉందని ఆ పదవి లో కొనసాగిస్తున్నారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఉమా డిమాండ్ చేశారు. అంతటి పేరు ప్రఖ్యాతులున్న ఈవో పోస్టులో జగన్ ప్రభుత్వం నియమిం చిన ధర్మారెడ్డి ఎవరు? ఆయన ఏపీ కేడర్ ఐ.ఏ.ఎస్ అధికారా? ఇదివరకు రాష్ట్రంలో ఐ.ఏ.ఎస్.గా విధులు నిర్వహించారా? జగన్ వ్యవహారాలు చక్క బెట్టడానికి పనిచేస్తున్నాడు తప్ప, తిరుమల కొండపై భక్తులను, నిబంధనలకు విరుద్ధంగా జరిగే కార్యక్రమాల్ని ధర్మారెడ్డి పట్టించుకోవడం లేదని ఉమా విమర్శించారు.

చైతన్యరథం

# రౌడీ దర్బార్





గుంటూరు నగర కౌన్సిల్ సమావేశం రౌడీ దర్బార్‌ను తలపించింది. అధికార వైసీపీ కార్పొరేటర్లు గూండాల మాదిరి రెచ్చిపోయారు. నోరెత్తితే కొడతామన్నట్లుగా వీరంగమాడారు. నిబంధనలకు విరుద్ధంగా ఐ ప్యాక్ సభ్యుల్ని సమావేశంలోకి తీసుకు రావటమే కాకుండా సమస్యలపై ప్రశ్నించిన టీడీపీ కార్పొరేటర్లలపై దాడులకు పాల్పడ్డారు. సమస్యలపై ప్రశ్నించటమే పాపమన్నట్లుగా ఘర్షణకు దిగారు. స్వయంగా వైసీపీ ఎమ్మెల్సీనే ఐ ప్యాక్ సభ్యుల్ని తీసుకురావటమే కాకుండా, సభలో గొడవ జరుగుతున్న సమయంలో వారిని గ్యాలరీలో కూర్చో బెట్టడం దుమారం రేపింది.

శుక్రవారం నగర కౌన్సిల్ సమావేశంలో వైసీపీ నేతలు బరితెగించి ప్రవర్తించారు. ప్రజా సమ్యలపై చర్చించాలని కోరిన టీడీపీ కార్పొరేటర్లపై దాడికి దిగారు. ఉదయం సభలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో టీడీపీ కార్పొరేటర్లు నగరంలోని సమస్యలపై కౌన్సిల్‌లో ప్రశ్నించారు. ప్రధానంగా నగర ప్రజలు ఎదురుకుంటున్న మంచి నీటి సమస్యపై ప్రశ్నించారు. మెగా కంపెనీ పైపులైన్ ఎవరు వేశారు? ఎవరికి చెప్పి టెండర్లు ఇచ్చారు? అందుకు అయిన ఖర్చు వివరాలు తెలియజేయాలని కార్పొరేటర్ శ్రీను కోరారు. దీనిపై సమాధానం చెప్పకోలేని అధికార పార్టీ నేతలు టీడీపీ సభ్యులపై ఎదురుదాడికి దిగారు. వైసీపీ సభ్యుల దాడిని టీడీపీ సభ్యులు ప్రతిఘటించడంతో కౌన్సిల్ హాల్‌లో కాసేపు ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. టీడీపీ నేత రవీంద్రపై వైసీపీ నేత,ప్రస్తుత డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు దాడికి యత్నించారు. అధికార పార్టీ దాడిని టీడీపీ సభ్యులు తిప్పికొట్టారు. ఇదిలా ఉండగా కౌన్సిల్ సమావేశంలోకి ఐ ప్యాక్ టీమ్ సభ్యులు రావడం కలకలం రేపింది. కౌన్సిల్ సమావేశానికి ఐ ప్యాక్ సభ్యులు రావడంపై టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో మరోసారి సభలో టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. సమావేశం నుంచి ఐ ప్యాక్ సభ్యులను టీడీపీ కార్పొరేటర్లు బయటకు పంపారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీనే ఐ ప్యాక్ సభ్యులను స్వయంగా మేయర్ ఛాంబర్‌కు తీసుకువెళ్లడతో పాటు గొడవ జరిగే సమయంలో గ్యాలరీలో కూర్చోపెట్టడం గమనార్హం.

**గుంటూరు నగర ప్రజల దాహార్తి తీర్చడంలో మున్సిపల్ సిబ్బంది వైఫల్యం**

నగరంలో అనేక ప్రాంతాల్లో తాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టించుకోవాల్సిన నగర మేయర్, కార్పొరేషన్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో నగరపాలక సంస్థ వైఫల్యంపై తెలుగుదేశంపార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి రవీంద్ర నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మట్టి కుండలతో నిరసన వ్యక్తం చేశారు. ఆ సమయంలో కార్పొరేషన్ కార్యాలయానికి వస్తున్న నగర్ మేయర్ వాహనాన్ని అడ్డుకుని నగర ప్రజల దాహార్తి తీర్చే అంశాలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. వేసవికి ముందు జరిగిన కౌన్సిల్ సమావేశంలో మంచినీటి సరఫరాపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మేయర్.... ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నగరంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు మంచి నీరు అందక ఇబ్బంది పడుతున్నారని, త్రాగునీటి సమస్యని పరిష్కరించి అన్ని ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అవినీతి సొమ్ము పంచుకోవడంలో చూపించే శ్రద్ధలో కొంతైనా నగర అభివృద్ధిపై పెడితే బాగుంటుందని రవీంద్ర హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాంప్రసాద్, ఈరంటి వరప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, మానం పద్మశ్రీ, ముప్పవరపు భారతి, పోతురాజు సమత, ఎల్లావుల అశోక్, సుకావరపు బాలాజీ, టీడీపీ నాయకులు మానుకొండ శివప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు,మానం శ్రీనివాస్, పాకలపాటి శ్రీకాంత్,మేళం సైదయ్య, నేపాక పద్మ, గంటా మౌళిక, కరీమున్నీసా, విజయలక్ష్మి, మన్నవ వంశీ, ధర్మ తేజ, షాహిద్ బాబు, వడ్లమూడి వెంకటేశ్వరావు, తెలగతోటి సుధీర్, వెలివేటి కృష్ణ, మార్క్ మీరావలి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలోని అవకతవకలపై చర్యలు చేపట్టాలి

అనంతరం జరిగిన కౌన్సిల్ సభలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... గుంటూరు నగరంలో పలు వార్డుల్లో ఒకే డోర్ నెంబర్‌పై అనేక ఓట్లు నమోదం కావడాన్ని తప్పుబట్టారు. దొంగ ఓట్లు ఉన్న వాటిని గుర్తించి వెంటనే తొలగించాలన్నారు. అలానే కొన్ని ప్రాంతాల్లో కొత్త డోర్ నంబర్లు, మరి కొన్ని ప్రాంతాల్లో పాత డోర్ నంబర్లతో ఓటర్ లిస్ట్ తయారు చేశారని, వాటిని సరి చేసి కొత్త ఓటర్ లిస్ట్ డోర్ నంబర్లతో ఇవ్వాలని కోరారు. కొత్త ఓట్లు మార్పులు, చేర్పులు, డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టే బాధ్యతలో వాలంటీర్ల పాత్ర ఉండకూడదన్నారు. మరోవైపు గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షాలకి రోడ్లపై నీరు నిలిచి ఉండటం వలన ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని, డ్రైనేజీలలో పూడిక తీసి నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లుపై ఉన్న గుంతల్లో నీరు నిలవడంతో పలు ప్రమాధాలు చోటుచేసుకుంటున్నాయని. త్వరతగిన ప్యాచ్ వర్కులు చేపట్టాలన్నారు. వర్షా కాలంలో పారిశుధ్య సమస్యలపై కార్పొరేషన్ సిబ్బంది దృష్టి సారించి ఎప్పటికప్పుడు చెత్తని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.






# ముద్రగడది పొరపాటా లేక గ్రహపాటా?

**మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టిన కేసుల్ని చంద్రబాబుకు అంటగడతారా?**

**చంద్రబాబుకు కులాన్ని ఆపాదించాలని చూస్తూ ఊరుకునేది లేదు**

**ముద్రగడకి బహిరంగ లేఖ రాసిన బుద్దావెంకన్న**

నిత్యం జగన్ నామస్మరణ చేస్తూ... తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ ప్రకారం అప్పుడప్పుడు లేఖాస్త్రాలు సంధించే ముద్రగడ పద్మనాభం... గతాన్ని ఒక్కసారి గమనంలో ఉంచుకుని ప్రవర్తిస్తే మంచిదని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు.

1993-94లో కాంగ్రెస్ హయాంలో పెట్టిన కేసుల్ని కూడా చంద్రబాబుకు అంటగట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం చేయడం ఆయనలోని దివాళాకోరుతనాన్ని బయటపెట్టుకున్నట్లు అయిందన్నారు. ఈ మేరకు శుక్రవారం ముద్రగడ పద్మనాభంకు బుద్దా వెంకన్న మరోసారి బహిరంగ లేఖ రాశారు. ముద్రగడది పొరపాటా లేక గ్రహపాటా అర్థం కావడం లేదని. 1995లో సీఎం అయిన చంద్రబాబుని 1993-94లో ఎలా కలుపుతారు? ఈ లేఖ మీరు రాసిందా? లేక జగన్ ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 1993-94లో పత్తిపాడు ఎమ్మెల్యేగా ముద్రగడ, సీఎంగా కోట్ల విజయ్ భాస్కర్‌రెడ్డి ఉన్నారు. మీరు చెబుతున్న కేసులు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టిన కేసులని మరిచిపోయారా అని నిలదీశారు. అప్పటి విషయాన్ని చంద్రబాబుకు ఆపాదించడం పొరపాటు కాదా.. ప్రతీ విషయంలో చంద్రబాబును ఎందుకు లాగుతారు.. చంద్రబాబుకు కులాన్ని ఆపాదించకండి అని వెంకన్న తన లేఖలో పేర్కొన్నారు.

పార్టీ పాటలు

# జన సంక్షేమంపై జగన్ కట్టుకథలు,కాకి లెక్కలు!

పేదరికాన్ని తొలగించడానికి ప్రయత్నించడం దాతృత్వం కాదు. అదే అసలైన న్యాయం.అది ప్రాథమిక హక్కుల పరిరక్షణలో భాగం కూడా. అంతేకాదు ఇది గౌరవప్రదమైన జీవితాన్ని అనుభవించే హక్కు అని కూడా నెల్సన్ మండేలా అంటారు. అందులో భాగంగానే పూర్ టూ రిచ్ పథకం కింద ప్రతి పేదవారిని సంపన్నులను చేయడమే లక్ష్యంగా చంద్రబాబు విజన్ రూపొందించడం జరిగింది. సంపద పెంచడం ఎలాగో తెలిసిన వారికే సంక్షేమం అమలు చెయ్యడం తెలుస్తుంది.1998 లో విజన్ 2020తో సంపద సృష్టికి బీజం వేశారు. అదే స్ఫూర్తితో నేడు విజన్ 2047 రూపొందించారు. సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సమర్ధత చంద్రబాబుకు మాత్రమే ఉందని ప్రజల ప్రజాభిప్రాయం. మహానాడు లో చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలు పేదలను ఆర్థికంగా సుస్థిరం చెయ్యనున్నాయి. ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు, కొర్రీలు లేకుండా అర్హులైనా వారందరికి సంక్షేమ పథకాలు అందించాలన్న చంద్రబాబు నిర్ణయం పేదల జీవితాల్లో వెలుగు నింపనుంది. సంపద సృష్టికి పరిశ్రమల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన,ప్రాజెక్టుల నిర్మాణం ఉత్పత్తి పెంపుతో సంపద సృష్టికి బీజం పడుతుంది. సహజ వనరుల ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు చేర్చితే ఆదాయం పెరుగుతుంది. దాంతో సంక్షేమం, అభివృద్ధి చెయ్యవచ్చు. కానీ ఆదాయంతో సంభందం లేకుండా అప్పులు తెచ్చి, పన్నులు,చార్జీలు పెంచి జనాకర్షక పథకాలతో తన వ్యక్తిగత పరపతిని పెంచుకొంటున్నారు సియం జగన్.నవరత్నాల పేరుతో జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాల్లో సగానికి పైగా కోతలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను తగ్గించారు. పథకాలు పొందేందుకు అర్హులైన వారి హక్కులను కాలరాసి,పేదలకు ఎదో చేస్తున్నట్లు వైసీపీ ప్రభుత్వం కట్టు కథలు,కాకి లెక్కలు చెప్పడం వల్ల ప్రజలకు ఒరిగేది లేదు. జగన్ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలు తమ వైసిపి నాయకులను మరింత సంపన్నులుగా. పేదల్ని నిరుపేదలుగా మారుస్తున్నాయి. మీగడ తానూ,తన నాయకులు మింగి ప్రజలకు నీళ్ల మజ్జిగ పోస్తూ పేదలను ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకొంటున్నారు. పేదలకు పేలాలు పంచి దూలాలు దోచుకొంటున్నారు. మైన్, శాండ్, ల్యాండ్, వైన్ అందరు కలిసి పొలిటికల్ మాఫియాగా ఆవిర్భవించి సహజ వనరులను దోపిడీ చేస్తున్నారు. అధిక ధరలు,పన్నులు, చార్జీలతో ప్రజల జీవితాల్లో గాడాంధకారం అలుముకొన్న సమయంలో ప్రజల పట్ల భాధ్యత, ప్రేమ వున్న ఏ ప్రభుత్వం అయినా .కష్టకాలంలో కొంతమేరకు అయినా ధరలు తగ్గించే ప్రయత్నం చేస్తాయి తప్ప, ప్రజల పై మరింత పన్నులు,చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచే ప్రయత్నం చెయ్యదు. అధికధరలు ఆకాశమే హద్దుగా ఎగబాకుతున్నాయి.సామాన్య ప్రజానీకంపై అధిక ధరల భారం మోయలేనంతగా ఉంది. సామాన్య, మధ్యతరగతి ప్రజల బతుకులు కడు దుర్భరం చేశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన సమస్తం ప్రజా ఫీడన పరాయణమే తప్ప ప్రజలకు ఒరిగింది శూన్యం.భాధలు తప్ప బడుగు జీవులకు బతుకు లేకుండా చేశారు.భాధ్యత లేని ఏలుబడిలో పెరుగుతున్న ధరల దాటికి,పన్నుల బాదుడుకు ప్రజల జీవితాలు గిడస బారాయి. ప్రజలపై ఏడా,పెడా పన్నుల భారం మోపి జలగల్లా జనం రక్తాన్ని కాసులుగా పిండుకొంటున్నారు. ప్రజల జీవితాలను ఛింద్రం చేస్తున్న ఇటువంటి పరిపాలన ప్రజలకు అవసరమా? ధరలు ఆకాశాన్ని అంటుతుంటే,ప్రభుత్వం ప్రజల పై పన్నులు మీద పన్నులు వేసి, చార్జీలు పెంచి డబ్బులు గుంజుతూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పడం అంటే ఎవరి డబ్బుతో ఎవర్ని బాగు చేస్తున్నట్లు ?సంక్షేమం పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్నది ఎంత? పన్నుల రూపంలో, చార్జీల రూపంలో,మరియు మద్యం ద్వారా గుంజుకొంటున్నది ఎంతో ప్రజలు కూడా అర్ధం చేసుకోవాలి. మధ్య నిషేధం హామీ ఇచ్చి గద్దెనెక్కాక నకిలీ మద్యంతో కాపురాలను గుల్ల చేస్తున్నారు. నవరత్నాలను మద్యంలో ముంచి మెరిపిస్తున్నారు.సంక్షేమంతో ఉద్ధరిస్తున్నామని ఊదరగొడు తున్నవారు ఖజానా నింపుకోవడానికి వాడ,వాడలామద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.ఒక ప్రామాణికం లేకుండా ఆస్తి పన్ను,ఇంటి పన్ను,చెత్త పన్ను,కుళాయి పన్ను, మరుగుదొడ్డి పన్ను, ఓటిఎస్ పన్ను,ఆర్టీసీ ఛార్జీలు, విధ్యుత్తు ఛార్జీలు, పెట్రోలు, డీజిలు పై వ్యాట్ పెంచి అన్ని పెంచి కోట్లాది రూపాయలు భారం ప్రజలపై మోపారు. చాలీ,చాలని ఆదాయం వల్ల ప్రజలు తమ జీవన వ్యయాన్ని తగ్గించుకొని జీవితాలను వెళ్లదీస్తు న్నారు. పల్లెల్లో పరిస్థితి మరింత అధ్వానంగా వుంది. పెరుగుతున్న అధిక ధరల నేపథ్యంలో ప్రజలు కొనుగోళ్లు చేయలేకపోతున్నా రు .రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే కందిపప్పు, పంచదారను కూడా ఎగనామం పెట్టింది జగన్ ప్రభుత్వం. వామపక్ష ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళలో రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు ఉప్పు, పప్పు, చింతపండు, మిరపకాయల వంటి 14 రకాల నిత్యావసరాలను అందిస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒకటీ రెండు సరకులకూ కోతలు పెట్టిన జగన్ రెడ్డి పేదల పక్షపాతి ఎలా అవుతారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.గతంలో పండగొస్తే రేషన్ షాపుల్లో అదనంగా సరుకులివ్వడం తెలిసిందే. అదనపు సరుకుల సంగతేమో, ప్రతి నెలా ఇచ్చే సరుకులకు కూడా మంగళం పాడి పేదలకు అరకొర అందుతున్న సరుకులకు గండికొట్టారు.తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతి నెలా బియ్యంతో పాటు కిలో కందిపప్పు, అర కిలో చక్కెర పంపిణీ చేస్తామన్నది ప్రభుత్వం. రాష్ట్రంలో ఒక కోటీ 45 లక్షల కార్డులుండగా, ప్రతి నెలా 14.5 వేల టన్నుల కందిపప్పు, 7 వేల టన్నుల పంచదార సేకరించాలి. సరఫరా దారులకు పాత బకాయిలు పేరుకు పోయినందున సేకరణ నిలిచిపోయింది. పేదలకు అందించే కొద్దిపాటి సరుకులకయ్యే సొమ్ము ఖజానాలో లేదని ఎలా అనుకోవాలి? కందిపప్పు, చక్కెర పంపిణీ అస్తవ్యస్తంగా తయారైందని ప్రభుత్వ గణాంకాలే తెలుపుతున్నాయి. ఇంటింటికీ వలంటీర్ల ద్వారా ప్యాకింగ్ సంచుల్లో రేషన్ సరఫరా చేస్తామని చేతులెత్తేసింది. సన్న బియ్యం అని చెప్పి మాట మార్చి తినగలిగే నాణ్యమైన బియ్యం అంది. ప్రత్యేక వాహనాలను వీధి మూలమలుపుల్లో నిలబెట్టి రేషన్ తీసుకోమంటోంది. కూలి పనులు చేసుకొనే జిద జిక్కి రేషన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి తెచ్చింది. రేషన్ డీలర్ల వ్యవస్థ అగమ్యగోచరంగా తయారైంది. జగన్ రెడ్డిది అంతా మాయా సంక్షేమం. నవ మోసాలతో ప్రజల్ని వంచిస్తున్నారు. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి, నాన్నబుడ్డీలో రూ.70వేలు లాగుతున్నారు. డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్, పోలీస్, ఆర్టీఓ జరిమానాలు పెంచారు. మద్యం రేట్లు, కరెంటు ఛార్జీలు పెంచి ఏడాదికి రూ.లక్ష గుంజుతున్నారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ లాంటి 118 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. రూ.1.14 లక్షల కోట్ల బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీల నిధులు దారి మళ్లించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పన్నుల భారం మోపారు. సంపూర్ణ మద్యపాన నిషేధమని సొంత బ్రాండ్ల చీప్ లిక్కర్ ను అధిక ధరలకు విక్రయిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అరకొర అమలు చేసి 98 శాతం నెరవేర్చామని ప్రజల్ని మభ్యపెడుతున్నారు.నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి. పేదలు-పెత్తందార్లంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారు. సంపద సృష్టించి సంక్షేమాన్ని పేదలకు పంచి, వారి భవిష్యత్ కు భరోసా కల్పించాలన్నేదే చంద్రబాబు సంకల్పం. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వారి అవసరాలను గుర్తించి పీపుల్స్ మేనిఫెస్టోను రూపొందించారు. దోపిడీ, అవినీతిని అరికట్టి సంపద సృష్టించడం ద్వారా పథకాలు అమలు చేసి పేదరికాన్ని రూపు మాపాలని చంద్రబాబు సంకల్పం, లక్ష్యం. సంపద పెంచకుండా అప్పులు చేసి ప్రజలకు పంచిపెడుతూ సంక్షేమ రాజ్య విధాతలుగా ప్రచారం చేసుకొంటున్నారు జగన్ రెడ్డి.పన్నులు, చార్జీలు భారాన్ని పెంచుతూ ప్రజల జేబులను కొల్లగొడుతున్నారు. అట్లాగే పేదల కుటుంబాలను ఛిద్రం చేసే మద్యం డబ్బుతో చేసేది విషపూరిత రాజకీయం కాక, జన సంక్షేమం ఎలా అవుతుంది? జగన్ పాలనలో వాస్తవ జన సంక్షేమం ఎండమావిని తలపిస్తోంది.పాడియావు పొదుగును కోసిపారేస్తున్నట్లు రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్ ప్రభుత్వం పై ఎలాంటి తీర్పు ఇవ్వాలో తేల్చు కోవాల్సింది ఆంధ్రులే.

# తాలిబన్లను మించిపోతున్న వైసీపీ అరాచకాలు

- మండిపడ్డ గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ -



రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు తాలిబన్లను మించిపోతున్నాయని, నాలుగేళ్ల వైసీపీ పాలనలో టీడీపీకి చెందిన 26 మంది బీసీ కార్యకర్తలను వైసీపీ రౌడీలు అత్యంత కిరాతకంగా, పాశవికంగా హత్య చేయడంతో పాటు... వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారని, వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీ వర్గీయులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అరాచకాలు జరుగుతున్నా... జగన్‌రెడ్డి ఏ రోజు కూడా స్పందించిన దాఖలాలు లేవు. జగన్‌రెడ్డి బీసీలకు అండగా నిలుస్తున్నాడంటూ భజన చేస్తూ బీసీల హక్కుల్ని తాకట్టు పెట్టిన ఆర్. కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య ఇంత వరకు ఎందుకు నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు.

చైతన్యరథం

# ఉరిమే ఉత్సాహం

★ బైకు ర్యాలీలు, ప్రదర్శనలు ★ రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యయాత్రలు
★ పెద్ద సంఖ్యలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు ★ ప్రజల నుండి మంచి స్పందన





తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యయాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. బైకు ర్యాలీలు, ప్రదర్శనలతో హోరెత్తించారు. ఇటీవల రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని ఆరు అంశాల వల్ల జరిగే మంచిని ప్రజలకు వివరిస్తూ, వారిని చైతన్యపరుస్తూ ఈ యాత్రలు జరుగుతున్నాయి. నేతల ప్రసంగాలకు ప్రజలనుండి కూడా మంచి స్పందన వస్తోంది. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. శుక్రవారం అనకాపల్లి పార్లమెంట్ యలమంచిలి, ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నూజివీడు, బాపట్ల పార్లమెంట్ పరిధిలోని సంతనూతలపాడు, ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కొండేపి, కనిగిరి, హిందూపురం పార్లమెంట్ పరిధిలోని కదిరి నియోజకవర్గంలో భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యయాత్రలు జరిగాయి.








### జోన్-1లో..

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జోన్ -1 కు సంబంధించి అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని యలమంచిలి నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథం యాత్రలో భాగంగా దార్లపూడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రకు శుభం జయం జరగాలని కోరారు. ఏటికొప్పాక ఫ్యాక్టరీని పరిశీలించారు. ఏటికొప్పాకలో బండీమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. పేట బయ్యవరంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. యలమంచిలిలో టిడ్కో ఇళ్లు పరిశీలించి సెల్ఫీ ఛాలేంజ్ వేశారు. కొక్కిరాపల్లి రైల్వే గేటువద్ద గల ఫ్లై ఓవర్ ను పరిశీలించి సెల్ఫీ ఛాలేంజ్ చేశారు. రాంబిల్లి మండలం కట్టుబోలు గ్రామంలో పర్యటించారు. దిమిలి గ్రామంలో ఎన్.టీ.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పూడిమడక రచ్చబండ నిర్వహించి మేనిఫేస్టో గురించి ప్రజలకు వివరించారు. ఉరుమడక గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి రాబోయే రోజులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఏమేమి చేస్తుందో వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, ప్రగడ నాగేశ్వరావు, పప్పుల చలపతిరావు, కిమిడి నాగార్జున, వేపాడ చిరంజీవి రావు, బుద్ధ నాగజగదీశ్వరావు, బోండా జగన్ ,రావు రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### జోన్-2లో..

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జోన్ -2 కు సంబంధించి ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నూజివీడు నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. తుక్కులూరు నుండి నూజివీడు పట్టణం మీదుగా బత్తుల వారి గూడెం వరకూ బస్సుయాత్ర జరిగింది. మినీ మేనిఫెస్టోలోని ఆరు హామీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. తుక్కులూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద చైతన్య రథయాత్ర బస్సుకు టీడీపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. నూజివీడు నియోజకవర్గ టీడీపి ఇంఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది బైకులు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రి పీతల సుజాత, ఏలూరు మాజీ ఎంపి మాగంటీ బాబు, ఏలూరు జిల్లా టీడీపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, గంటా మురళి, ఏలూరు నియోజకవర్గ ఇంఛార్జి బడేటి రాధాకృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, రాష్ట్ర టీడీపి కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథబాబు, కార్యదర్శులు బొడ్డు వేణుగోపాల్, దాసరి శ్యామచంద్ర శేషు, దాసరి ఆంజనేయులు, ఏలూరు జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జోన్-2 టీడీపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు,





చైతన్యరథం

https://www.telugudesam.org/

# ఉరిమే ఉత్సాహం




(మొదటిపేజీ తరువాయి)

ఆచంట జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్, టిడిపి నాయకులు అట్లూరి రమేష్, నూతక్కి వేణు, యలమందల నాని, నూజివీడు మండల టిడిపి అధ్యక్షులు ముసునూరి రాజా, బానోతు భద్రత నాయక్, గద్దె రఘు, మందపాటి బసవారెడ్డి, చిట్టిబాబు, నూజివీడు ఎఎంసి ఛైర్మన్ దేవినేని డలారామ్, ఏలూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రెడ్డి చందు, పశ్చిమ గోదావరి జిల్లా



తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

**జోన్-3లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జోన్ -3 కు సంబంధించి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని సంతనూతలపాడు నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన గ్రోత్ సెంటర్ పై సెల్ఫీ చాలెంజ్ విసిరారు. తిమ్మసపాలెం నుండి వాగులుప్పలపాడు వరకు చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 10 కోట్లతో నిర్మించిన తారు రోడ్డు పై సెల్ఫీ చాలెంజ్ చేశారు. మద్దిపాడు మెయిన్ సెంటర్ లో ఎన్టీఆర్, డా. బి.ఆర్. అంబేద్కర్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లవరం రిజర్వాయర్ గేట్లను పరిశీలించి సెల్ఫీ చాలెంజ్ చేశారు. మల్లవరం శ్రీవెంకటేశ్వర్లు స్వామి వారి గుడిలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నందిపాడు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మేనిఫేస్టోలోని ప్రతి పథకం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవి, నాయకులు ఎం.ఎం. కొండయ్య, తెనాలి శ్రావణ్ కుమార్, బి ఎన్ విజయ్ కుమార్ , నరేంద్ర వర్మ, శ్రీరాం మాల్యాద్రి, సలగల రాజశేఖర్ బాబు, పిల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

**జోన్-4లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జోన్ -4 కు సంబంధించి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కొండేపి, కనిగిరి నియోజకవర్గాలలో చైతన్య రథయాత్ర జరిగింది. జరుగుమల్లి-నర్సింగోలు-కామేపల్లి రోడ్డు మీదుగా బస్సు యాత్ర సాగింది. కలికివాయ-జరుగుమల్లి-కామేపల్లి బ్రిడ్జి



వద్ద సెల్ఫీ ఛిగి ఛాలెంజ్ విసిరారు. కామేపల్లి గ్రామంలోని ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కామేపల్లిలో పోలేరమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించారు. చెన్నుపాడు గ్రామంలోని సంగమేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించారు. పోతుల



చెంచయ్య పాలేరు రిజర్వాయర్ వద్ద సెల్ఫీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చెన్నుపాడు గ్రామంలో సంగమేశ్వర ప్రాజెక్ట్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. మర్రిపూడి మండలం నర్సరాజు పాలెం రాములు దేవస్థానం వద్ద స్థానిక ప్రజలకు పార్టీ మ్యానిఫెస్టో గురించి వివరించారు. కనిగిరి నియోజకవర్గం గుడిపాడులోని రాములవారి గుడి, మసీదులలో పూజలు నిర్వహించారు. కనిగిరిలోని గుడిపాడులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. జోన్-4 చైతన్య రథయాత్రలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే డోల బాలవీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, దామచర్ల జనార్ధన్ రావు, ముత్తముల అశోక్ రెడ్డి, నాయకులు నూకసాని బాలాజీ, నరసింహ యాదవ్, గూడూరి ఏరిక్షన్ బాబు, శ్రీరామ్ చిన్నబాబు, పతగాని నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**జోన్-5లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జోన్ -5కు సంబంధించి హిందుపురం పార్లమెంట్ పరిధిలోని కదిరి నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో దర్శనం చేసుకుని పాదయాత్రగా బయలుదేరారు. ఎన్టీఆర్ సర్కిల్ కి పాదయాత్రగా చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి



పూలమాలవేసి నివాళులర్పించారు. కలుస్తూ బత్రేపల్లి వాటర్ ఫాల్స్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. కోరుకుంట్లపల్లి వద్ద తెలుగుదేశం హయంలో పూర్తి చేసిన హంద్రీనివా కాలువ వద్ద సెల్ఫీ తీసుకున్నారు. తలపుల మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని టీడీపీ మేనిఫేస్టో లోని పథకాలు గురించి ప్రజలకు వివరించారు.

జోన్-5 చైతన్య రథయాత్రలో బి కే పార్థసారథి, కోట్ల సుజాతమ్మ, పరిటాల సునీత, మల్లెల లింగారెడ్డి, కందికుంట వెంకట ప్రసాద్, పరిటాల శ్రీరామ్, గుండుమల్ల తిప్పేస్వామి, ఈరన్న, పల్లె రఘునాథ్ రెడ్డి, హనుమంతరాయ చౌదరి, సవితమ్మ, తిక్కరెడ్డి, ఫరూక్, గౌరు చరిత, గౌరు వెంకట రెడ్డి, అంజికా లక్ష్మి నారాయణ, నిమ్మల కృష్టప్ప, ప్రభాకర్ చౌదరి, ఎస్ నరసింహులు, ఎస్.టి రామానుంజమ్మ, బండారు శ్రావణి , పర్వీన్ భాను, నెట్టెం వెంకటేష్, ఏవిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలకు తప్పిన పెను ప్రమాదం

### భారీ ఈదురు గాలులకు కుప్పకూలిన వేదిక



ఏలూరు జిల్లాలో టీడీపీ నేతలకు పెను ప్రమాదం తప్పింది. నూజివీడు మండలం బత్తులవారిగూడెంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సభలో మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రసంగిస్తున్న సమయంలో భారీగా ఈదురు గాలులు వీయడంతో.. వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో టీడీపీ సీనియర్ నేతలు చింతమనేని ప్రభాకర్, నిమ్మకాయల చినరాజప్ప, పీతల సుజాత తదితరులు వేదిక నుంచి కింద పడిపోయారు. ఈ ఘటనలో మాజీ ఎంపీ మాగంటి బాబు కాలుకు తీవ్రగాయాలైనట్లు సమాచారం. గాయపడ్డ టీడీపీ కార్యకర్తలను ఆస్పత్రికి తరలించారు.

చైతన్యరథం

# టీడీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు





మైలవరంలో పారిశుధ్యం డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా ఉందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అరోపించారు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరంలో శుక్రవారం 6వ వార్డు (గౌడ బజార్)లో భవిష్యత్తుకు గ్యారెంటీపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైలవరం పట్టణంలో పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నం, మైలవరం పంచాయతీలో మురుగు నీరు నిల్వ చూస్తుంటే ఎంత దౌర్భాగ్య పరిస్థితిలో ఉందో అర్థం అవుతుందన్నారు. ఏ వీధిలో చూసినా దోమలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మురుగునీటిలో కృష్ణ నీరు కలుస్తున్నా పట్టించుకోని అధికారులు లేరా అని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, అన్ని విధాలా దెబ్బతిన్న మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. దోమలపై దండయాత్ర అంటే ఆర్థిక మంత్రి బుగ్గన వెకిలి నవ్వులు నవ్వి పిట్ట కథలు చెప్పాడు. పిట్ట కథలు చెప్పిన బుగ్గన నోరు ఈ రోజు పడిపోయిందని అన్నారు. అప్పుల అప్పారావు లాగా రిజర్వ్ బ్యాంక్ చుట్టూ తిరుగుతున్నాడని, మైలవరం ఎమ్మెల్యే డబ్బా మాటలు చెబుతూ కాలం గడుపుతున్నాడని అన్నారు. త్వరిత గతిన డ్రైనేజీ పూడిక తీతలు, మంచినీరు సకాలంలో అందించాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు.

# గ్రావెల్ అక్రమాలపై చర్యలు తీసుకోండి: మాలేపాటి



గ్రావెల్ అక్రమలపై తగు చర్యలు తీసుకోవాలని మాలేపాటి తహసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శుక్రవారం కావలి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. తాహసిల్దారు లేనిపక్షంలో వచ్చేంతవరకు కార్యాలయంలోనే ఉంటామని మాలేపాటితో సహా కూర్చున్న పార్టీ శ్రేణులు, గ్రావెల్ మాఫియాను అరెస్టు చేయాలి.. రెవిన్యూ అధికారులకు పట్టదా.. అవినీతిలో ఎవరి వాటా ఎంత ఎంత.. సీఎం డౌన్ డౌన్... ఎమ్మెల్యే డౌన్ డౌన్.. అంటూ టిడిపి పార్టీ శ్రేణుల నినాదాలతో తహసిల్దార్ కార్యాలయం మారుమ్రోగించారు. ఎంతసేపైనా తహసిల్దార్ రాకపోవడంతో.. పోలీసులు మోహరించడంతో.. కావలి తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో వంట వార్పు కార్యక్రమం చేపట్టిన మాలేపాటి... తహసిల్దార్‌కి మాత్రమే అర్జీని సమర్పిస్తానని.. డిప్యూటీ తాసిల్దార్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వాలని మాలేపాటి డిమాండ్ చేశారు. కార్యాలయానికి చేరుకున్న తహసిల్దార్‌కు సమస్యను క్షుణ్ణంగా మాలేపాటి వివరించారు. గ్రావెల్ మాఫియాను ఆపకుంటే మళ్ళీ మళ్ళీ తమ కార్యాలయానికి వస్తానన్న మాలేపాటి తెలిపారు. గ్రావెల్ విషయంపై అధికారులందరినీ కలవడం జరిగిందని. మీరైనా తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు.

## విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం



విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ జగ్గయ్యపేట పట్టణం సిపిఐ పట్టణ సమితి వారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కామ్రేడ్ దోనేపూడి శంకర్, సిపిఐ పార్టీ జగ్గయ్యపేట పట్టణ ప్రధాన కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గం సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మా శెట్టి రమేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నీలకంఠం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పలాస మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పలాస ఇన్‌చార్జ్ గౌతు శిరీష, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటరీ జిల్లాపార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి సుమారు 150 కుటుంబాలు టీడీపీలో చేరాయి.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# కొత్తపేట స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన బండారు



అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి లోగల సమస్యలు తమ దృష్టికి రావడంతో శుక్రవారం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు సత్యానంద రావు పరిశీలించారు. హాస్పిటల్లో ఉన్న పరిస్థితులను సమస్యలను హాస్పటల్ సూపర్డెంట్ నాగేంద్ర, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 తెలుగుదేశం ప్రభుత్వంలో స్పీకర్ యనమల రామకృష్ణుడు చేతుల మీదగా 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన జరిగిందని, 1999లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చేవారని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లాలంటే రోగులు భయపడుతున్నారని ఆయన మండిపడ్డారు. అందుబాటులో ఉన్న 2 అంబులెన్సులను వాడకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా నిరుపయోగంగా వదిలివేశారని. ప్రభుత్వంలో అప్పటి యం.పి.గారి సహకారంతో ఒక అంబులెన్స్‌ను మేమే ఈ హాస్పిటల్ కు అందించడం జరిగిందని, విధంగా మా హయాంలో డ్రైవర్ పోస్టును రూపొందించి ఒక అంబులెన్స్ డ్రైవర్‌ని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రజా ప్రతినిధులు కావాలని ఆ అంబులెన్స్ డ్రైవర్‌ని వేరే చోటకి బదిలీ చేయించడమే కాకుండా మొత్తానికి డ్రైవర్ పోస్టును తీసి వేశారని అన్నారు. గతంతో పోల్చుకొంటె ఆసుపత్రికి రోగుల రాక ఓ.పి.లు సర్జరీలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని.మాకు ఆసుపత్రితో రాజకీయం చేయాలనీ ఏమాత్రం లేదని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారందరూ బడుగు బలహీన వర్గాలవారు, పేదవాళ్ళే వుంటారు. కాబట్టి కచ్చితంగా లోపలి వచ్చే ప్రతీ పేషెంటుకి పూర్తి స్థాయి వైద్యం జరగాలి అన్నదే మా ఆకాంక్ష తెలిపారు. అవసరమైతే ఈ అంశాలన్నిటినీ సాధించేందుకు ఆర్.డి.ఓ., కలెక్టర్, వైద్య శాఖా ప్రిన్సిపాల్ సెక్రెటరీనీ, వైద్య శాఖా మంత్రి విడదల రజనీని కలవడం లేదా ఇక్కడ వివరాలను లేఖ రూపంలో పంపిస్తామన్నారు. ఈ సమస్యలను వి దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే పరిష్కారం చేయాలని ఆయన కోరారు. సమస్యల పరిష్కారం జరిగిన పక్షంలో తెలుగుదేశం పార్టీ తరఫున న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# మేనిఫెస్టోతో వైసీపీ ప్రభుత్వానికి కునుకు కరువు

- మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్





చంద్రబాబు మిని మేనిఫెస్టోతో వైసీపీ ప్రభుత్వంకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని మాజీ మంత్రి కోండ్రు అన్నారు. శ్రీకాకుళం జిల్లా, శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అధ్వర్యంలో ఓటర్ల వెరిఫికేషన్. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రచారంపై జూలై మొదటి వారంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్ర రాజాం టౌన్ 24వార్డుల వారితో సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో కోండ్రు మాట్లాడుతూ టీడీపీ మహానాడు వేదికగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫేస్టోతో రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తూ అక్రమకేసులు దాడులు మహిళలపై నిత్యం ఏదో ఒకచోట దాడులు జరుగుతున్నాయని అన్నారు. నిరుద్యోగులు రాష్ట్రంలో కోటిన్నరకు పైగా ఉన్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి 2 లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఏమైందని ప్రశ్నించారు. వైసీపీ నాలుగేళ్ళలో ఒక జాబ్ కాలండర్ ను అమలు చేయడంలో కాని. డిఎస్సీ. గ్రూపు 2 నోటిఫికేషన్ ఇవ్వడంపై కాని శ్రద్ధ చూపలేక పోయిందన్నారు. పరిశ్రమలు మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందడం మూలంగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేక ఉన్న పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయని విమర్శలు ఘుప్పించారు. నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయన్నారు. వ్యవస్థలన్ని నిర్వీర్యం చెయ్యడమే కాకుండా పోలీసులను సీఐడీను అడ్డంపెట్టుకొని అక్రమకేసులు దాడులకు చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు.ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబుతోనే మళ్లీ స్వర్ణయుగం అని కోండ్రు మురళీమోహన్ అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ నూతన అధ్యక్షుడిగా నంది. సూర్యప్రకాశ రావును తెదేపా అధిష్టానం ఆదేశాల మేరకు రాజాం నియోజకవర్గం అబ్జర్వర్ సురాడ చంద్రమోహన్. కోండ్రు నియమించారు. ఈ సమావేశంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.కన్నం నాయుడు. రాజాం టౌన్ కార్యదర్శి సాశపు రమేష్ కుమార్. పొట్టా.చిట్టిబాబు, ఎస్.భవానమ్మా. గురవాన.నారాయణ రావు, బనిశెట్టి.వెంకటరమణ. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ సభ్యులు జిల్లా కన్వీనర్ ముగడ.శ్రీను, జిటి.నాయుడు. తదితర రాజాం 24 వార్డుల ఇంఛార్జి లు బూత్ ఇంచార్జిలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 19వ రోజు “ఇంటింటికీ మీ చల్లా రామచంద్రా రెడ్డి”



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ రొంపిచర్ల మండలం చిచ్చులు వారి పల్లి గ్రామపంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పంచాయతీలోని గొల్లపల్లె. కోటకాడ పల్లె . రంగారెడ్డిగారి పల్లి. కుమ్మరపల్లి, ముంతవారిపల్లి. చిమ్మలవారిపల్లి. బండమీదపల్లి, గాజులపల్లి. లోకవారిపల్లి. ఊట్కూరువారిపల్లి . రావిళ్ళవారిపల్లి. తదితర గ్రామాలలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించి కరపత్రాలను పంచుతూ తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లో "ఇంటి ఇంటికి మీ చల్లా రామచంద్రారెడ్డి" కార్యక్రమంలో భాగంగా పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రా రెడ్డి తెలుగుదేశం పార్టీ "మినీ మ్యానిఫెస్టో" కరపత్రాన్ని పంచుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే మహిళలకు రైతులకు నిరుద్యోగ యువతకు జరిగే మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి 25 వేలు ఆర్థికసహాయం అందించిన ఇంటూరి నాగేశ్వరరావు



షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఇంటూరి నాగేశ్వరరావు 25 వేలు ఆర్థికసహాయం అందించారు. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం. ఉలవపాడులో శు క్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ రావినూతల కనకారావు ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో , ఇటీవల పూర్తిగా కాలిపోయిందని. ఇంట్లో వస్తువులు. నగదు కాలి బుడదయ్యాయని తెలుసుకొని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కనకారావును పరామర్శించి, ఆ కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు. ఎంపీటీసీ దార్ల యలమందమ్మ. నియోజకవర్గ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి చింతల సింగయ్య. మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి. దార్ల మల్లికార్జున. చిరుతోటి గిరిబాబు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావినూతల రమేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఓగుబోయిన యానాది. దాసరి సుబ్బారావు వెలిచెర్ల శ్రీను. మర్రిబోయిన శ్రీహరి. గంటా ప్రసాద్. అమ్మనబ్రోలు మాధవ. పరుసు బాబురావు, తాటిపర్తి తిరుపతి. పోలుబోయిన శ్రీనివాసులు. రాచగర్ల శివ. నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, ఇంకా పలువురు నాయకులు కనకారావును పరామర్శించారు.

## మోకాళ్లపై ఇంద్రకీలాద్రి మెట్లెక్కిన సాయికల్యాణి

‘భవిష్యత్తుకు గ్యారెంటీ’ పేరుతో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ‘చైతన్య రథయాత్ర’ విజయవంతం కావాలని దుర్గమ్మకి ప్రత్యేక పూజలు



**విజయవాడ:** ఏపీ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం ఇటీవల మహానాడులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడు. "భవిష్యత్తుకు గ్యారెంటీ" పేరుతో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలోకి తీసుకెళ్లడానికి చేపట్టిన "చైతన్య రథయాత్ర" విజయవంతం కావాలని. అలాగే చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని శుక్రవారం నాడు తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి మోకాళ్లపై దుర్గగుడి మెట్లు ఎక్కారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి మాట్లాడుతూ. వైసీపీ అరాచక పాలన అంతమే ధ్యేయంగా, రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం చంద్రబాబు ప్రకటించిన ‘భవిష్యత్తుకు గ్యారంటీ’ మినీ మ్యానిఫెస్టోను ‘చైతన్య రథయాత్ర’ ద్వారా ప్రజలకు మరింత చేరువ కానుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు అంగన్వాడీ-డ్వాక్రా సాధికారిక సంస్థ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బొప్పన నీరజ, తెలుగు రైతు రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెందుర్తి శ్రీకాంత్. విజయవాడ తూర్పు నియోజకవర్గ తెలుగు మహిళ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పర్వతనేని రత్నశ్రీ పాల్గొన్నారు.

# నలభై అయిదేళ్లకే పెన్షన్ హామీ ఎగనామం

# చేయూత పేరుతో రూ.1.05 లక్షలు చీటింగ్

## జలగన్న మోసకారి సంక్షేమం

1. రూ. 3 వేల పెన్షన్ హామీపై మాట తప్పి.. మడమ తిప్పాడు చేయూతగా మార్చి ఐదేళ్లలో రూ.1.05 వేలు ఎగ్గొట్టాడు. (3000X12X5 = 1,80,000-75,000 = 1,05,000)

పెన్షన్ ద్వారా ఇస్తానన్నది ........... రూ.1,80,000
చేయూత కింద ఏడాదికి ఇస్తున్నది .. రూ.18,750 ఇస్తున్నాడు.
నాలుగేళ్లలో ఇచ్చేది .................. రూ.75,000 మాత్రమే
ఎగనామం పెట్టింది.................. రూ.1,05,000

# నాసిరకం మద్యంతో మాంగల్యాలు మంట కలుపుతున్నాడు

## జలగన్న మోసకారి సంక్షేమం


1. మద్యనిషేదంపై మాటతప్పి, మడమ తిప్పి నమ్మకద్రోహం చేశారు - మద్యం రేట్లు భారీగా పెంచారు - పిచ్చి మద్యం, గంజాయి, డ్రగ్స్ వల్ల అత్యాచారాలు, హత్యలు 52,503 (ఎన్‌సీఈఆర్‌బి రిపోర్టు) పైగా జరిగాయి - దిశ యాప్ నేతిబీరకాయలోని నెయ్యి మాత్రమే - జె బ్రాండ్స్‌తో మహిళల మాంగల్యాలు తెంచుతున్నారు - మద్యం ద్వారా 4 ఏళ్లలో తాడేపల్లి ప్యాలెస్ రూ.42 వేల కోట్లు లూటీ చేసింది. మద్యం అమ్మకాల ద్వారా రూ.1,22,000 కోట్లు ఇప్పటికే ప్రజల నుంచి పిండుకున్నారు. మద్యం ధరలు మూడు రెట్లు పెరగడం వల్ల మందు బాబుల సంపాదన అంతా మద్యం షాపులకు దారపోసి భార్యాబిడ్డల నోరు కొడుతున్నారు.

## చంద్రన్న సాధికార సంక్షేమం

1. మద్యం ధరలు అదుపులో పెట్టడం జరిగింది - నాణ్యమైన మద్యం సరఫరా - గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడం జరిగింది - మద్యం ద్వారా ప్రభుత్వ ఆదాయం రూ.6,400 కోట్లు మాత్రమే - కమిషన్ల కోసం ప్రభుత్వం మద్యం వ్యాపారం చేయలేదు.

# బాదుడే బాదుడు.. వీర బాదుడు






8 సార్లు పెరిగిన కరెంటు చార్జీలు




3 సార్లు పెరిగిన ఆర్టీసీ చార్జీలు




3 సార్లు పెరిగిన పెట్రోల్/డీజిల్ పన్ను




40% పెరిగిన ఇంటి పన్ను



50% పెరిగిన గ్యాస్



200% పెరిగిన మద్యం ధరలు



100% పెరిగిన నిత్యవసరాలు



100% పెరిగిన ఇసుక ధర



50% పెరిగిన సిమెంట్ ధరలు



30% పెరిగిన ఎరువుల ధరలు



కొత్తగా చెత్త పన్ను



కొత్తగా మరుగు దొడ్డి పన్ను

**భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ, పెంచిన ఈ చార్జీల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంది టీడీపీ**

చైతన్యరథం

# ఇంటింటికి వెళ్లి 'భవిష్యత్తు గ్యారెంటీ' ప్రచారం

- ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి అబద్దపు వాగ్దానాలు చేసిన జగన
- ప్రజలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులకు జగన్ ప్రభుత్వమే కారణం
- నిత్యవసరాల ధరలు పెంచి సామాన్యుడి దోచుకుంటున్న ప్రభుత్వం
- మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 57 వ డివిజన్‌లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల కష్టాలు, పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుని 'మీ భవిష్యత్తు మా గ్యారంటీ' అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమమహేశ్వరరావు తెలియజేశారు. నియోజకవర్గంలోని న్యూ రాజరాజేశ్వరి పేట జీ+3 అపార్టుమెంట్స్, కుమార్ టీ స్టాల్ వద్ద నుండి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో, ప్రజలతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి 'భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని ప్రచారం చేయడం జరిగినది. అనంతరం బొండా ఉమ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే "పూర్ టూ రిచ్" నమ్మకం భరోసాను కల్పించే విధంగా వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అంతేకాక 2019లో ఒక్క ఛాన్స్ అని అనేకమైన అవాస్తవాలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చినటు వంటి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటినా ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రజలకు చేసిందేమి లేదని ఒక పక్కన ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆయన వాపోయారు. మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము ఇంటి-ఇంటికి వెళ్తుంటే మహిళలు తమ బాధలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు,సరుకులు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయని, తెలుగుదేశం ప్రభుత్వంలో 500 రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు ఈరోజున 1500 వరకు వస్తుందని కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని బోండా ఉమ ప్రశ్నించారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వైసీపీ అభ్యర్థి శ్రీ మల్లాది విష్ణు, డివిజన్ లోని వైసీపీ నాయకులు జగన్ ముఖ్యమంత్రి కాగానే డివిజన్ వాసులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, సజావుగా సాగుతున్న ప్రక్రియను నాలుగు సంవత్సరాలుగా పక్కకు పెట్టి ప్రజలను తీవ్ర ఆందోళనలకు గురిచేసి ఎన్నికల దగ్గర కావస్తున్న ఈ సమయంలో లబ్ధిదారులు 20వేలు మరియు కొనుగోలుదారులు 40,000 చొప్పున కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లబ్ధిదారులకు కొనుగోలుదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు జరిపించాలి. మరియు కేవలం 600 అయ్యే దస్తావేజులు ఖర్చులను 2500 లేక అంతకన్నా ఎక్కువ తీసుకుంటున్నారు దీనిని అధికారులు తక్షణమే నియంత్రించాలని తెలుగుదేశం ప్రభుత్వం తరుపున ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, టిడిపి రాష్ట్ర నాగవంశ సాధికారక కన్వీనర్ ఎరుబోతు రమణారావు,బోని సన్యాసిరావు, శీనివాస్ గుప్తా, కబీర్, దేవర సత్యానారాయణ, కట్ల వేణుగోపాల్,రాణి, లక్ష్మీ, బంగారమ్మ, శృతి, సరోజిని, సొంటి ఈశ్వరి, ఉపేంద్ర,అచ్చయమ్మ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్యాపిలిలోని జూనియర్ కళాశాలను సందర్శించిన టీడీపీ నేతలు



ప్యాపిలి పట్టణంలోని జూనియర్ కళాశాలను సందర్శించిన ప్యాపిలి మండల తెలుగుదేశం పార్టీ బృందం కళాశాలలోని సిబ్బందితో అక్కడి విద్యార్థులతో అక్కడున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ప్యాపిలి మండలం బృందం విద్యార్థులకు మూడు సంవత్సరములుగా పుస్తకాల పంపిణీ ఆపివేసిన ప్రభుత్వం. మధ్యాహ్న భోజనం లేదు. ఈ సంవత్సరం ఏకంగా పుస్తకాలు వలనాచోట దొరుకుతాయి పోయి తీసుకోండి అని చెప్పేసి సర్క్యులర్ ప్రభుత్వం జారీ చేసిందని వారు అన్నారు. ప్యాపిలి మండలం చాలా వెనుకబడి ఉన్నదని, కళాశాలలో చదివే విద్యార్థులు అందరూ పేదవారు కాబట్టి వాళ్లకు కావాల్సిన పుస్తకాలు, వగైరా సామాన్లు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అని గొప్పలు చెప్తున్నా ప్రభుత్వం పేద విద్యార్థులకు పుస్తకాలు కూడా పంపిణీ చేయకుండా వారిని బయట మార్కెట్లో కొనుక్కొని తీసుకు రండి అని చెప్పడం దారుణమన్నారు. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా కొనసాగించాలని టీడీపీ తరఫున డిమాండ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్యాపిలి మండలం అధ్యక్షులు గండికోట రామ సుబ్బయ్య, ప్యాపిలి పట్టణ అధ్యక్షులు చిన్న సుంకయ్య, ఉపాధ్యక్షుడు బాల రంగన్న, మండల కార్యవర్గ సభ్యుడు ఆర్సి మద్దిలేటి, పూజారి శివ కుంగనపల్లి మధు, బ్యాంకు శీను హర్ష కలచట్ల ప్రసాద్ రాజశేఖర్ మసాలా రామచంద్ర పార్టీ యువజన నాయకులు విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కడపలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి



సిఎం సొంత జిల్లా కడపలో శాంతి భద్రతలు క్షీణించిపోయాయని, పట్టపగలే కడపలో నడి రోడ్డు పై హత్య జరగడంతో ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి దుయ్యబట్టారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అరాచకాలు మితుమీరుతున్నాయని, జగన్ ప్రభుత్వం వచ్చాక ఏదేచ్ఛగా భూ ఆక్రమణలు, క్రికెట్ బెట్టింగ్, ఇతర అసాంఘిక కార్యక్రమాలు పేట్రేగిపోయాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక జిల్లాలో వైసిపి నాయకుల అండదండలతోనే హత్యలు జరుగుతున్నాయని, సిఎం సొంత జిల్లాలో ఇలాంటి భయానక పరిస్థితులు ఉంటే , రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు విఫలం అయ్యారని, ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. పక్క రాష్ట్రాల నుండి వ్యాపారస్తులు వచ్చి కడప జిల్లాలో పెట్టుబడి పెట్టాలన్న భయపడే పరిస్థితి వచ్చిందని, ఏది ఏమైనా రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పి ఇలాంటి సంఘటనలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతల విషయం పై రాష్ట్ర డీజీపీకి కూడా లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

## జగ్గయ్యపేటలో ఇంటింటికి 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం

- కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్‌తాతయ్య



జగ్గయ్యపేట పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్ కాలనీలో 'భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం వార్డులో ఇంటింటికి వెళ్లి, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన గురించి వివరించి, టిడిపి వస్తే సామాన్య ప్రజానీకానికి జరిగే మేలులను వివరించి, తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించమని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ టీడీపీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ,12 వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైద, వార్డు కౌన్సిలర్‌లు కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, నాయకులు కేలి నాగేశ్వరరావు, వేముల రామకృష్ణ, గెల్లా వైకుంఠేశ్వరరావు, మెడక కోటేశ్వరరావు, చిలుకూరి కార్తీక్, చింతల పుల్లయ్య, మొగిలి శ్రీనివాస రావు, పాము బాబురావు, సయ్యద్ హుస్సేన్, కోట రవి,కావేటి కోటి మార్తి అచ్చయ్య తమ్మిశెట్టి నరసింహారావు, గంజన బోయినశ్రీను దాసరి నాగరాజు, పబ్బతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

## పామర్రు టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా

- ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం
- టీడీపీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరణ

సంపద సృష్టి, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని పామర్రు టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మానిఫెస్టోపై పామర్రు మండలం రిమ్మనపూడి శివారు జువ్వనపూడి వాని గూడెంలో వర్ల కుమార్ రాజా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మహిళా శక్తిని గౌరవించే మహాశక్తి, అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, యువతకు తోడుగా నిలిచే యువగళం, బీసీల రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికల గురించి వివరించారు.వర్ల కుమార్ రాజా గారు పామర్రు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు కష్టాల్లో ఉంటే నేనున్నాను అంటూ వాళ్ళ కష్టాలు తీర్చ అలాగే నాయకులకు అండగా ఉంటూ నియోజకవర్గంలో దూసుకుపోతున్నందుకు ఆకర్షితులై ఇటీవలే శ్రీ నారా చంద్రబాబు నాయుడు పెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో కి ఆకర్షితులై వైసీపీ నుండి 10 కుటుంబాలు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరి వర్ల కుమార్ రాజాతో పామర్రు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ కార్యదర్శి ఈడే నాని, గ్రామపార్టీ కార్యదర్శి మరీదు దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాజా బాబు , రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పానుగంటి సందీప్ ,జువ్వనపుడి శివ, జువ్వనపుడి వెంకీ, గొర్రెపూడి రామకృష్ణ , జువ్వనపుడి భాస్కర రావు, జువ్వనపుడి కిరణ్, గూడవల్లి నాగేశ్వరరావు, జువ్వనపుడి రత్నం,



జువ్వనపూడి బెంజిమన్ , జుజ్జవరపు చక్రవర్తి, గురువిందపల్లి అనిల్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కెదరాశిపల్లి శ్రీనివాస్, చాట్ల చిన్న రమేష్, శిలం చింతేశ్వరరావు,చిలి అజయ్ కుమార్, కొడాలి నాని, జువ్వనపూడి భాస్కర రావు, జుజవరపు జయరాజు, జువ్వనపూడి కిరణ్, పెద్దబోయిన రాంప్రసాద్, యార్లగడ్డ పూర్ణ ప్రసాద్ ,టౌన్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తానా సభలకు అమెరికా వెళ్లిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

జూలై 7'8'9తేదీలలో అమెరికా రాష్ట్రంలోని ఫిలాడెల్ఫియా పట్నంలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఉత్తర అమెరికా తెలుగు సంఘం-తానా మహాసభలకు తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి ద్వారా ఆహ్వానం అందుకున్న సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు,రంగన్న గుడెం మాజీ సర్పంచ్ ఆళ్ళ మణి కృష్ణ దంపతులు శుక్రవారం ఉదయం విజయవాడలోని ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీ మీదుగా అమెరికా పయనమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి సంఘాల సమాఖ్య నేతలు కృష్ణా డెల్టా డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ గుండపనేని శ్రీనివాసరావు, కౌలూరి రాజ చంద్రమౌళి,చెన్నుపాటి శ్రీధర్



తదితరులు "ఆళ్ళ" దంపతులను దృశ్యాలువాతో సత్కరించి పూలబొకేలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు బొర్రా అశోక్ కుమార్, తుమ్మల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార బస్సు యాత్ర





తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ప్రకటించిన టిడిపి మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా రాయలసీమ ప్రాంతం జోన్-5లో భాగంగా అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గం లో ప్రారంభమైన భవిష్యత్తుకు -గ్యారెంటీ ప్రచార బస్సు యాత్ర లో జోన్-5 పార్లమెంటు అధ్యక్షులు, నియోజకవర్గలు ఇన్‌చార్జ్‌లు,ముఖ్యమైన నాయకులతో కలిసి మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో ఇంటింటికి మీ కోడెల కార్యక్రమం

- ముస్లిం పెద్దలతో కోడెల శివరాం భేటీ

తనకు తన కుటుంబానికి రాజకీయంగా, వ్యక్తిగతంగా అన్ని విషయాలలో అండగా నిలుస్తున్న ముస్లింలకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు కోడెల శివరాం తెలిపారు. ఇంటింటికి మీ కోడెల కార్యక్రమంలో భాగంగా నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో కోడెల శివరాం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నకరికల్లు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, ముస్లిం మైనారిటీ నాయకులు అహ్మద్‌బుడే, గ్రామ పార్టీ అధ్యక్షుడు కరాలపాటి వలి, మహిళా నాయకురాలు, జూలకల్లు మౌలాభిల ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. తన తండ్రి కోడెల శివప్రసాదరావుకు



ఏవిధంగా అండగా నిలిచారో తనను కూడా అదేవిధంగా ఆదరించాలని కోరారు. మేమంతా మీ వెంటే ఉంటాం శివరాం భాయ్.... శివరామ్ హమారా ఆద్మీ హె అంటూ ముస్లిం మత పెద్దలు, తమ అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో కోడేల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు, ముస్లిం మత పెద్దలు, యువత పాల్గొన్నారు.

## 19వ రోజు ఇంటింటికి మీ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమం

- టీడీపీ మినీ మ్యానిఫెస్టోలోని అంశాల వివరిస్తూ కరపత్రాల పంపిణీ

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భవిష్యత్తు గ్యారెంటీలో పేర్కొన్న పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని, మహానాడు వేదికగా విడుదల చేసిన టీడీపీ మొదటి విడుత మ్యానిఫెస్టోలోని అంశాలు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నియోజకవర్గ టీడీపీ నేత చల్లా రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం పుంగనూరు నియోజకవర్గ రొంపిచర్ల మండలం చిచ్చులువారిపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గొల్లపల్లె, కోటకాడ పల్లె, రంగారెడ్డిగారిపల్లి, కుమ్మరపల్లి, ముంతవారిపల్లి, చిచ్చులవారిపల్లి, బండమీదపల్లి, గాజులపల్లి, లోకవారిపల్లి, ఊట్కూరువారిపల్లి, రావిళ్ళవారిపల్లి, తదితర గ్రామాలలో పర్యటించి ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మ్యానిఫెస్టోలో అంశాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే మహిళలకు రైతులకు నిరుద్యోగ యువతతో పాటు అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రారంభానికి నోచుకోని మహిళా స్వశక్తి భవనం

- 2018లో చంద్రబాబు నాయుడు చేతుల మీదగా శంఖుస్థాపన
- నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోని వైనం
- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు





మహిళా స్వశక్తి భవనం నిర్మాణము పూర్తయ్యి నాలుగు సంవత్సరములు అయినప్పటికి ప్రారంభోత్సవానికి నోచుకోని సదరు భవనాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారో ఎమ్మెల్సీ శ్రీ తోట సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే వేగుళ్ళ డిమాండ్ చేశారు. 2018 ఏప్రిల్ 23వ తేదిన ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంఖుస్థాపన కాబడిన మహిళా స్వశక్తి భవనము 2019 జూలై నాటికే రంగులతో సహా నిర్మాణము పూర్తి చేసుకున్నప్పటికి ఎందుకు ప్రారంభిం చడం లేదో, ఎప్పుడు ప్రారంభిస్తారో సమాధానం చెప్పాలని ఎమ్మెల్సీ శ్రీ తోట త్రిమూర్తులు 8వ సేల్ఫీ ఛాలెంజ్‌ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విసిరారు. మహిళా స్వశక్తి భవనం నిర్మాణము పూర్తిచేసి నాలుగు సంవత్సరములు పూర్తిఅయిన ప్రారంభించడం లేదంటే మహిళ సోదరిమణుల పట్ల ఈ వైసీపీ ప్రభుత్వానికి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కి ఎంతటి అభిమానం ఉందో దీనిబట్టి అర్థంఅవుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వ్యగ్యంగా అన్నారు. గత ప్రభుత్వంలో ధాన్యం సేకరణ కమీషన్ ద్వారా పట్టణ డ్వాక్రా సమైఖ్య సంపాదించుకున్న నిధులతో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం, మున్సిపాలిటీ వారి ప్రమేయం లేకుండా నిర్మించినప్పటికీ ఎమ్మెల్సీ శ్రీ తోట త్రిమూర్తులు ప్రారంభోత్సవం ఆపటానికి కారణములు ఏమిటని ప్రశ్నించారు. నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకి ఎక్కడ మంచి పేరు వస్తుందనే అక్కసుతో దీనిని ప్రారంభించడంలేదని దుయ్యబట్టారు. 2019 ఎన్నికల నాటికీ ఫినిషింగ్ స్టేజ్‌లో ఉండడంతో ప్రారంభించలేదని 2019 జూలై నాటికే రంగులతో పూర్తయిన ప్పటికీ ప్రారంభించకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పట్టణ సమైక్య ద్వారా వివాహాది శుభ కార్యక్రమాలకు ఇతర ఫంక్షన్ కార్యక్రమాలకు, కనీస అద్దెతో డ్వాక్రా సోదరిమణుల ఇంట్లో ఏ ఫంక్షన్ జరిగిన ఇవ్వాలనే ఆలోచనలతో అన్ని హంగులతో ఒక ఫంక్షన్ హాల్‌ని పూర్తిచేయడం జరిగినదని, సదరు నిధులు ఇంకా సుమారు 40 లక్షల రూపాయలు వరకు, ఆనాటి నిధులు మిగిలి ఉన్నాయని పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్ కి నాలుగు సంవత్సరముల క్రితమే పూర్తిగా పేమెంట్ కూడా చెల్లించడం జరిగినదని తెలిపారు. మహిళా స్వశక్తి భవనాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఎమ్మెల్సీ శ్రీ తోట త్రిమూర్తులుకి 8వ సేల్ఫీ ఛాలెంజ్ చేసారు. లోగడ ఇచ్చిన 7 సేల్ఫీ ఛాలెంజ్‌లలో ఇప్పటి వరకు ఒకదానికి కూడా ఎమ్మెల్సీ శ్రీ తోట త్రిమూర్తులు సమాధానం చెప్పలేదని ప్రజలకు అత్యంత అవసరమైనవి మాత్రమే తాను సేల్ఫీ ఛాలెంజ్ ద్వారా ప్రశ్నిస్తున్నానని, దానికి సమాధానం చెప్పాలని లేదా సదరు తాను చేసిన సేల్ఫీ ఛాలెంజ్ లు ప్రజలకు అవసరం లేదని ఆయన భావిస్తుంటే ఎమ్మెల్సీ శ్రీ తోట త్రిమూర్తులు ఆ విషయమైన చెప్పాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, కాశిన కాశి విశ్వనాథం, పి.దుర్గాప్రసాద్, మచ్చ నాగు, సాధనాల చక్రపాణి, నాయుడు రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే సత్తా చంద్రబాబుకే ఉంది

**- సత్తెనపల్లిలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన కన్నా లక్ష్మీనారాయణ**



భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శు క్రవారం పట్టణంలోని 22వ వార్డులో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ "భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... టీడీపీ హయాంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు వైసీపీ ప్రభుత్వం పేర్లు మార్చి ప్రజలను మభ్య పెడుతోందని విమర్శించారు. సంక్షేమ కార్యక్రమాలను ఆంక్షల పేరుతో అర్హులైన పేదలకు వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేసింద న్నారు. సీఎం జగన్ అప్పులు ఎక్కువగా చేస్తూ రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, విద్యుత్, బస్ చార్జీలు, ఇసుక ధరలు పెంచి వైసీపీ ప్రభుత్వం పేదల నడ్డివిరుస్తోంద న్నారు. పైగా మద్యం ధరలను పెంచేశారని, దీంతో వచ్చిన ఆదాయమంతా ఇక్కడే పోతోందని అన్నారు. దీంతో కుటుంబాల గురించి పట్టించు కోవడంలేదన్నారు. రైతులకు రూ.13,500 ఇస్తానని ప్రకటించి కేవలం రూ.5,500 ఇస్తూ వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్లులా చేస్తూ రాష్ట్రా ప్రగతి పథంలో నడిపిస్తారని కన్నా వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షులు మరియు కౌన్సిలర్ కటకం రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్లు , వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రమ జీవులకు అండగా నారా లోకేష్

- స్వయం శక్తి పేరుతో షేక్ బాజీ, సయ్యద్ రసూల్‌లకు వెల్డింగ్ మెషిన్‌ల అందజేత
- మంగళగిరి పట్టణం 28వ వార్డుకు చెందిన షేక్ బాషా,
- మంగళగిరి పట్టణం 31వ వార్డుకు చెందిన సయ్యద్ రసూల్‌లు



మంగళగిరి పట్టణంలో వెల్డింగ్ పనులలో భాగంగా ఫ్యాబ్రికేషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సొంతగా వెల్డింగ్ మిషన్ లేక, అద్దెకు వెల్డింగ్ మెషిన్‌లు తెచ్చుకుని పనులు చేస్తూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తమకు వెల్డింగ్ మిషన్‌ను అందజేయాలని అర్జీ రూపంలో నారా లోకేష్‌కి విన్నవించుకున్నారు. షేక్ బాషా, సయ్యద్ రసూల్‌ల జీవనోపాధికి అండగా నిలిచేలా స్వయం శక్తి పేరుతో వెల్డింగ్ మెషిన్‌లను పంపి టీడీపీ నాయకులచే అంద జేయించారు లోకేష్. వెల్డింగ్ మెషిన్‌లు అద్దెకు తెచ్చుకుని పనులు చేసుకుని, జీవనం సాగించే తమకు సొంతగా మిషన్‌లు అందజేయడం పట్ల నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వలసపాకల గ్రామంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం

తుని నియోజకవర్గంలో తొండంగి మండలం వలసపాకల గ్రామంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యనమల కృష్ణుడు హాజరయ్యారు. ముందుగా వీరికి మహిళలు హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతిగడపకు వెళ్ళి చంద్ర బాబు రిలీజ్ చేసిన భవిష్యత్తుకు భరోసా మ్యాని పేస్టోని వివరించారు. అంతేకాకుండా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా మహిళలకు పెద్దపీట వేసిన ఘనత నాడు నేడు తెలుగుదేశం పార్టీదే అని ఈ వైసీపీ పాలనలో మహిళా సంక్షేమం కుంటిపడింది అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో యనమల శివరామకృష్ణన్ , నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# గుడ్లూరులో 'ఇంటింటికి మీ ఇంటూరి' కార్యక్రమం

- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో 8వ రోజు ఎస్సీ కాలనీలో కొనసాగింది
- టీడీపీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా పథకాలు అమలు చేస్తాం

ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమం 8వ రోజు గుడ్లూరు లోని ఎస్సీ కాలనీలో కొనసాగింది. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా.. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించటం, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు ఇంటింటికి తిరుగుతూ మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంచారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగా పథకాలను అమలు చేస్తారని చెప్పారు. మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయలు చొప్పున ఖాతాల్లో జమచేస్తారని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే పిల్లలందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేలు ఇస్తారన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతోపాటు మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని తెలిపారు. అలాగే అన్నదాతలను ఆదుకునేందుకు ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తారని నాగేశ్వరరావు తెలిపారు. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడంతో పాటు నిరుద్యోగులకు నెలకు 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తారని అన్నారు. అలాగే ఇంటింటికి మంచినీరు సరఫరా చేయటం, బీసీలను కాపాడేలా రక్షణ చట్టం తీసుకురావడం, పేదల ఆదాయం రెట్టింపు చేసేలా చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. ఆరు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు పథకాలు ప్రకటించారని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, రకరకాల కారణాలు చూపి పథకాలు నిలిపివేస్తున్నారని కాలనీవాసులు నాగేశ్వరరావు గారి దగ్గర వాపోయారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అంటూ జరగలేదని, తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనే బాగుందని చెప్పారు. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా కావాలని కోరుకుంటున్నామని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసులు, స్థానిక నాయకులు



గుండెమడుగుల బాబురావు, యేసు, గద్దె సింగయ్య, పఠాన్ మస్తాన్, శివ, బెల్లం వెంకయ్య, రావూరి వేణు, పువ్వాడి వేణు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, మేకపోతుల రాఘవులు, గద్దె సుందరరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు చెన్నారెడ్డి మహేష్, మలిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారి మల్లికార్జున, రహంతుల్లా, శ్రీనివాసరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాటిపర్తి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ ఉమ్మనేని సుబ్బారావు, చండి నరసింగరావు, దామా వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ ఐటీడీపీ ఉపాధ్యక్షుడు చుండూరి శ్రీకాంత్, ధనుష్, అయ్యప్ప మేకపోతుల మాలకొండయ్య ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కడప

- కబ్జాలు, సెటిల్మెంట్‌లకు నిలయంగా కడప జిల్లా నిలవడం బాధాకరం
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్

హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా కడప జిల్లా మారిపోవడం బాధాకర మని, కబ్జాలు, సెటిల్మెంట్‌లకు నిలయంగా కడప జిల్లా నిలవడం బాధాకరమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపీ శ్రీనివాసులురెడ్డి హత్య కేసును రాజకీయాలకు అతీతంగా ఎస్పీ విచారణ చేపట్టాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితుల్ని అరెస్ట్ చేయాలన్నారు. హత్యా రాజకీయాలను వైసీపీ నేతలు ప్రోత్సహిస్తూ వాటిని టీడీపీపై రుద్దడం సరికాదన్నారు. నారాలోకేష్ పర్యటన అనంతరమే హత్య జరిగిందని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని, కమలాపురం ఎమ్మెల్యే హత్యా రాజకీయాలు మానుకుంటే మంచిదని హరి ప్రసాద్ హితవు పలికారు.



# పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తిస్తాం : మాలేపాటి



పార్టీ కోసం పనిచేసే వారికి తన వద్ద తగిన గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. కావలి పట్టణ మరియు రూరల్ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 27వ తేదీన కావలిలో జరగనున్న తెలుగుదేశం పార్టీ "పల్లె నిద్ర" (బస్సు యాత్ర) కార్యక్రమ వివరాలను పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల మేరకు నిర్వహించే పార్టీ కార్యక్రమాల్లో శ్రేణులు విరివిగా పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ కోసం పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఈనెల 27వ తేదీన జరిగే "పల్లెనిద్ర" (బస్సు యాత్ర) కార్యక్రమానికి మరియు తదనంతరం జరిగే లోకేష్ యువగళం పాదయాత్రకి అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉంటే పోసాని స్పందించలేదే ?

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపాటు

చంద్రబాబు లోకేష్‌లను విమర్శించే స్థాయి వైసీపీ నేత పోసాని కృష్ణ మురళికి లేదని, చంద్రబాబును విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... వైసిపి నాయకులు చంద్రబాబును ఆడిపోసుకోవడం, అబద్ధాలు చెప్పడం పరిపాటైందన్నారు. పోసాని స్థాయి మరిచి విమర్శించడం సిగ్గుచేటున్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టడం పోసాని మానుకోవాలన్నారు. చంద్రబాబు హయాంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కార్పొరేషన్ ద్వారా వెయ్యి కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని తెలిపారు. కాపు నాయకులకు ఎంతోమందికి ఉన్నతమైన పదవులు ఇచ్చింది చంద్రబాబు కాదా? కాపు కార్పోరేషన్ ద్వారా విదేశీ విద్యను ప్రోత్సహించింది చంద్రబాబు కాదా? కడపలో పట్టపగలు నడిరోడ్డుపై దారుణంగా హత్య జరిగింది. చెరుకుపల్లిలో పదో



తరగతి విద్యార్థి అమర్నాథ్‌పై వైసీపీ నాయకులు దారికాచి పెట్రోల్ పోసి హత్య చేశారు. వైసీపీ పాలనలో గంటకో హత్య... పూటకో అత్యాచారం జరుగుతున్నా ఇవేవి పోసానికి కన్పించడం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా మారాయి ఈ విషయాలపై పోసాని ఎందుకు స్పందించడం లేదో చెప్పాలి. తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారం నోటికొచ్చినట్లు మాట్లాడితే పోసానికి తగిన బుద్ధి చెబుతామన్నారు.

చైతన్యరథం

# వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టింది

- పోలవరం, అమరావతి పనులు పూర్తి కావాలంటే చంద్రబాబు సీఎం కావాలి
- రాష్ట్ర భవిష్యత్తు కు చంద్రబాబు గ్యారెంటీ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



వైసీపీ పాలనతో రాష్ట్రం బ్రష్టు పట్టి పోవడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శుక్రవారం రాయచోటి రూరల్ మండలం చెన్నముక్కపల్లె పంచాయితీ కుమ్మర మిట్ట లో టిడిపి ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక వైసిపి పాలనకు నిరసగా రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ , రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి వార్డులో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో కొనసాగిస్తున్న అవినీతి, అరాచక, నియంతృత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు మహిళలకు రక్షణ లేకుండా పోయింద న్నారు. సామాన్యులు ప్రతినిత్యం ఉపయోగించే నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ విద్యుత్తు ఆర్టీసీ చార్జీలు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేయడమే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో చెత్త పన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను ఇలా రకరకాల పన్నులు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పేదల సొంతింటిఇల్లు కలగానే మిగిలిపోతుందని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు ఇండ్లు నిర్మిస్తున్నామని వైసిపి ప్రభుత్వం ఒకవక్క గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ జగనన్న కాలనీల పేరుతో నివాసానికి పనికిరాని ప్రాంతాలలో అధికారులు ఇంటి పట్టాలిస్తే లబ్దిదారులు అక్కడ ఇల్లు ఎలా కట్టుకుంటారో ప్రభుత్వమే చెప్పాల న్నారు. ఇటుకలు, సిమెంటు, కడ్డీలు, కంకర ఇలా ఇండ్లకు ఉపయో గించే ప్రతి వస్తువు ధరలు ఆకాశంలో ఉండడం తో సామాన్యులు ఇల్లు కట్టుకునే పరిస్థితు లు రాష్ట్రంలో ఎక్కడ కనిపించడం లేదన్నా రు. ఈ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేశాం రా దేవుడా అంటూ రాష్ట్ర ప్రజలు తమ బాధలను బయటకు చెప్పుకోలేక అల్లాడు తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అమరావతి రాజధాని నిర్మాణం చేపట్టడమే కాకుండా పోల వరం ప్రాజెక్టును పరుగులు తీయించిన చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితే తప్ప పోలవరం,అమరావతి పనులు పూర్తి కావడమే కాకుండా, రాష్ట్ర పాలన సుభిక్షంగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. ఇప్పటికే ప్రజలు వైసిపి పాలనతో విసిగిపోయి ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిగాజుల ఖాదర్ భాష ,రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షులు బోనమాల ఖాదర్ వలి ,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్ నిస్సార్ ,బాబ్జి,జి సుధాకర్ ,కె మదన్ కుమార్ ,మురికినాటి విశ్వేశ్వర రెడ్డి ,సలీమ్ ,సతీష్,సాహుద్ భాష ,రవీంద్ర రాజు రామసుబ్బయ్య, సదా శివరాజు, గుర్రం సుబ్బయ్య నాయుడు, అనుపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి ,క్ రమణ, ఐష్ వెంకటేష్ ,మాజీ కౌన్సిలర్ మహ బూబ్ భాష అథావుళ్ళ ,,క్లస్టర్ ఇంచార్జ్ హుసేన్ , ఇలియాజ్, బండపల్లె సాయి ప్రతాప్, ,వీరబద్ర స్వామి గుడి చైర్మన్ ఎద్దుల ప్రసాద్ , న్యూ ఆంధ్ర ముబారక్ ,అబూజర్ , బసయ్య , కొట్టే చలపతి ,సాయి ,శివారెడ్డి ,మాన్సూర్,బిలాన్ తదితరులు పాల్గొన్నారు...

## రెండో రోజు కోలాహలంగా మంగళగిరి వాలీబాల్ లీగ్

- తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో పలువురి క్రీడాకారుల సందడి



మంగళగిరి నియోజకవర్గ యువకులు క్రీడల్లో రాణించటమే లక్ష్యంగా నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ రెండో రోజు ఉత్సాంగా సాగింది. శుక్రవారం సాయంత్రం క్రీడాకారులు, క్రీడాభిమానులతో తాడేపల్లిలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం కోలాహలంగా మారింది. మంగళగిరి వాలీబాల్ లీగ్-2లో 32 జట్లు పాల్గొంటున్నాయి అందులో మొదటి రోజు 24 జట్టుల మధ్య 12 మ్యాచ్‌లు నిర్వహించగా, శుక్రవారం మొదటి స్టేజ్‌లోని 8 జట్టుల మధ్య 4 మ్యాచ్‌లు, రెండవ స్టేజ్‌లో 10 జట్టుల మధ్య 5 మ్యాచ్‌లు నిర్వహించారు. మరో ఆరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా వర్షం కారణంగా నేటికి వాయిదా పడ్డాయి. నారా లోకేష్‌కి క్రీడల పట్ల ఉన్న మక్కువతో మంచి వాతావరణంలో మంగళగిరి, తాడేపల్లిలలో క్రీడా ప్రాంగణాలను లోకేష్ తన సొంత ఖర్చులతో ప్రజలకు అందుబాటులో ఉంచారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని స్థానిక టీడీపీ నేతలు కోరారు. రానున్న రోజుల్లో కూడా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అనేక టోర్నమెంట్ లను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలను నారా లోకేష్ సహకారం తో నిర్వహించనున్నామని తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు తెలిపారు. మ్యాచ్‌లలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ప్రశంసా పత్రాలను టీడీపీ నాయకులు అందజేశారు.





గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సందర్భంగా గుంటూరు నగరంలో ప్రధానంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై ప్రశ్నించి, అలానే నగరంలో ఒకే డోర్ నెంబర్ పై ఉన్న దొంగ ఓట్లను తొలిగించాలని, ప్లేకార్డుల ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసి అనంతరం కమిషనర్‌కి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) వినతి పత్రం సమర్పించారు.

## పరాకాష్టకు చేరిన వైసీపీ నాయకుల రాక్షసత్వం

- దళితుల మరుగుదొడ్లను తొలగించడం హేయమైన చర్య
- టీడీపీ హయాంలో 28వేల మరుగుదొడ్లను నిర్మించాం
- మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు



వైసిపి నాయకుల రాక్షసత్వం పరాకాష్టకు చేరిందని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు.
శుక్రవారం చామాదలలో ఆయన పర్యటించారు. వైసీపీ నేతలు అక్రమంగా అధికారులను అడ్డుపెట్టుకొని టిడిపి సానుభూతిపరులైన దళితుల మరుగుదొడ్లను తొలగించడం పై బొల్లినేని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇంట్లో నలుగురు ఆడపిల్లలు ఉన్న కనీస ఇంగిత జ్ఞానం లేకుండా, వైసిపి నాయకులు మరుగుదొడ్లు తొలగించడం హేయమైన చర్య అన్నారు. పార్టీలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ హయాంలో నియోజకవర్గంలో 28 వేల మరుగుదొడ్లు నిర్మించామన్నారు. కానీ తెలుగుదేశం నాయకులు ఇటువంటి పనులకు ఎప్పుడు పాల్పడలేదన్నారు. వైసిపి నాయకులు ఎంత ఇబ్బందులకు గురి చేశారో అంతకు పదింతలు అనుభవిస్తారన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఎవర్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.
ఈ సంఘటనపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

చైతన్యరథం

# కలిసే పోటీ చేద్దాం

## ప్రతిపక్షాల మధ్య సూత్రప్రాయంగా అంగీకారం



పాట్నా: వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు ప్రతిపక్షాల మధ్య సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది. బీహార్ రాజధాని పాట్నాలో శుక్రవారం జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో అన్ని పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అంగీకరించాయి. అయితే మరింత విస్తృత అవగాహన, స్పష్టత కోసం హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో వచ్చే నెలలో మరో సమావేశం నిర్వహిస్తామని, ప్రస్తుత సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ చెప్పారు. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన సమావేశం అనంతరం సంయుక్త విలేకరుల సమావేశంలో నితీష్ మాట్లాడు తూ ప్రతిపక్షాల మధ్య సీట్ల పంపకం, సర్దుబాటుపై సిమ్లా సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్ ఉమ్మడి విలేకరుల సమావేశానికి గైర్హాజరయ్యారు. అయితే వారు తమ విమానాలకు అందుకోవాల్సి ఉన్నందున వెళ్లిపోయారని నితీష్ పేర్కొన్నారు. కాగా ఈ సమావేశంలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఢిల్లీ పరిపాలన అధికారాలపై కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌పై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్ పార్టీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. ఈ అంశాన్ని ఇప్పుడు తీసుకు రావద్దని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే గట్టిగా బదులిచ్చారు. తదుపరి సమావేశం జులై 10 లేదా 12 తేదీల్లో సిమ్లాలో జరుగుతుందని, ఇది అన్ని రాష్ట్రాలకు సంబంధించిన వ్యూహంపై చర్చిస్తుందని ఖర్గే చెప్పారు. మేము 2024లో కలిసి ఎన్నికల్లో పోరాడతాము. మేము బిజెపిని తరిమికొట్టాలని నిర్ణయించుకున్నాము. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై నమ్మకంతో ఉన్నామని ఖర్గే అన్నారు. ప్రజాస్వామ్య సంస్థలపై జరిగిన దాడిని సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లేవనెత్తారు. ఇది సిద్ధాంతాల పోరాటం. మాకు కొన్ని విభేదాలు ఉండవచ్చు, కానీ మా భావజాలాన్ని కాపాడుకోవడానికి కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాము. ఇది ఒక ప్రక్రియ. దీనిని మేము కొనసాగిస్తాము," అని రాహుల్ చెప్పాడు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా హాజరైన పార్టీలు ఒక్కటిగా పోరాడతాయని స్పష్టం చేశారు. పాట్నా నుండి మొదలయ్యేది జన ఆందోళన(ప్రజా ఉద్యమం)గా మారుతుంది అని బెనర్జీ ఎమర్జెన్సీసమయంలో దిగ్గజ జేపీ ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ అన్నారు. గతంలో ఢిల్లీలో జరిగిన సమావేశాలు ఫలితం ఇవ్వలేదని ఆమె అన్నారు.

### ఫోన్లో హైజాక్ సంభాషణ

# విమాన ప్రయాణికుడి అరెస్ట్



ముంబై: విమానం బయలుదేరటానికి కొద్దిసేపటి ముందు ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతూ హైజాక్ అనే మాట వాడినందుకు విస్తారాకు చెందిన ముంబై-ఢిల్లీ విమానంలో 23 ఏళ్ల మగ ప్రయాణికుడిని అరెస్టు చేశారు. ముంబై సిటీ విమానాశ్రయం నుండి విమానం టేకాఫ్ కావడానికి కొద్దిసేపటి ముందు హైజాకింగ్ ప్లాన్ గురించి ఫోన్‌లో మాట్లాడటం విన్న తర్వాతవా ప్రయాణికుడిని అరెస్టు చేసినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు. విమాన సిబ్బందిలో ఒకరు, అతని చుట్టూ ఉన్న ఇతర ప్రమాణికులు అతని సంభాషణను విన్న తర్వాత, హర్యానాకు చెందిన సదరు ప్రయాణీకుడిని దించి, భద్రతా సిబ్బందికి అప్పగించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అధికారుల అనుమతితో మిగిలిన ప్రయాణికులతో విమానం ఢిల్లీకి బయలుదేరింది. సాయంత్రం 7 గంటలకు విమానం ఢిల్లీకి బయలుదేరడానికి ముందు ఈ సంఘటన జరిగింది. ప్రయాణీకులందరూ వారి సీట్లలో ఉన్నారు. క్యాబిన్ సిబ్బంది వారి పనిలో నిమగ్నమై ఉన్నారు. ఆ సమయంలో ఒక ప్రయాణికుడు తన మొబైల్ ఫోన్‌లో మాట్లాడటం క్యాబిన్ సిబ్బంది, ఇతరులు విన్నారు. అహ్మదాబాద్‌కి ఫ్లైట్ ఎక్కుతాను.. మీకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే నాకు కాల్ చేయండి.. హైజాకింగ్‌కు సంబంధించిన అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి.. ప్రవేశ అనుమతి గురించి చింతించకండి.. అని ఆ ప్రయాణికుడు ఫోన్‌లో ఎవరితోనో హిందీలో మాట్లాడాడు. అతని సంభాషణ విన్న తర్వాత, సమీపంలో కూర్చున్న ప్రయాణికులు భయపడి, చాలామంది లేచి నిలబడ్డారు. క్యాబిన్ సిబ్బంది విమానంలోని భద్రతా సిబ్బందిని పిలిచి సదరు ప్రయాణీకుడిని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కి అప్పగించారని అధికారులు చెప్పారు. రితేష్ జునేజాగా గుర్తించబడిన ప్రయాణికుడిని సహార్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి మానసిక స్థితి సరిగా లేదని, 2021 నుంచి వైద్య చికిత్స పొందుతున్నట్లు వెలుగులోకి వచ్చిందని తెలిపారు.

## అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి భారతీయ వ్యోమగాములు?

గగన్‌యాన్‌కు ముందుగానే

న్యూఢిల్లీ: భారత వ్యోమగాములను 2024లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పంపేందుకు భారత్, అమెరికా సంయుక్తంగా పని చేయనున్నాయి. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) ఇందుకు విస్తృతంగా సహకరిస్తుంది.భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్‌కు ముందుగానే భారత వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లే అవకాశం ఉంది. భారతీయ వ్యోమగాములు మూడేళ్లుగా గగన్‌యాన్ శిక్షణలో ఉన్నారు. కానీ గగన్‌యాన్ మిషన్ ఎప్పుడు జరుగుతుందో ఖచ్చితంగా తెలియదు. ఈ లోగా ఐఎస్ఎస్‌కు వెళితే భారతీయ వ్యోమగాములు మరింత శిక్షణ పొందినట్లవుతుంది. నాసా మామూలుగా పలు



ఇతర దేశాల నుండి వ్యోమగాములను మామూలుగా ఐఎస్ఎస్‌కు పంపుతుంటుది. ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అమెరికా, రష్యా, యుఏఈ దేశాలకు చెందిన వ్యోమగాములు ఉన్నారు.

### మా రాష్ట్రానికి రండి

## మస్క్‌కు కర్ణాటక ఆహ్వానం



బెంగళూరు (కర్ణాటక): ఏలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా సంస్థ భారత దేశంలో యూనిట్ ఏర్పాటు చేయాల నుకుంటే తమ రాష్ట్రానికి రావాలని కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం ఆహ్వానించింది. కర్ణాటక వాణిజ్య, పరిశ్రమల, మౌలిక సదుపాయాల మంత్రి ఎంబీ పాటిల్ ఆ మేరకు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. టెస్లా భారత దేశం లోకి విస్తరించడానికి తన రాష్ట్రం కర్ణాటక ఆదర్శ గమ్య స్థానం అని పేర్కొన్నారు. ఒక ప్రగతిశీల రాష్ట్రంగా, ఆవి ష్కరణలు, సాంకేతికత రంగాల్లో అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా.. టెస్లా సహ ఎలోన్ మస్క్ ఇతర వెంచర్‌లకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి కర్ణాటక సిద్ధంగా ఉందని మస్క్‌ను ట్యాగ్ చేస్తూ పాటిల్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. రాబోయే దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు సాంకేతికత, తయారీ రంగాలపై కర్నాటక దృష్టి సారించిందని పాటిల్ చెప్పారు. ఇదిలా వుండగా, ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భగా టెస్లా, ట్విట్టర్ చీఫ్ ఎలోన్ మస్క్‌ను కలుసుకున్నారు. మోదీని కలిసిన తర్వా త మస్క్ విలేఖరులతో మాట్లాడుతూ, భారతదేశభవిష్యత్తు గురించి తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని మరియు ప్రపంచంలోని ఏ పెద్ద దేశం కంటే భారత దేశానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. నేను వచ్చే ఏడాది మళ్లీ భారతదేశాన్ని సందర్శించాలని తాత్కాలికంగా ప్లాన్ చేస్తున్నాను.. నేను దాని కోసం ఎదురు చూస్తున్నాన న్నారు. తన కార్ కంపెనీ టెస్లా మానవపరంగా వీలైనంత త్వరగా భారతదేశంలోకి వస్తుందని తాను విశ్వసిస్తు న్నానన్నారు. ప్రధాన మంత్రి మోదీ ఇచ్చిన మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సమీప భవిష్యత్తులోనే ఒక సానుకూల ప్రకటన రాగలదన్నారు. భారతదేశంలోకి టెస్లా ఎప్పుడు వస్తుంది అనే ప్రశ్నకు ఇప్పటికిప్పుడే చెప్పలేను. కానీ భవిష్యత్తులో తప్పకుండా వచ్చే అవకాశం ఉందన్నారు. టెస్లా తన కొత్త ఫ్యాక్టరీ ఎక్కడ పెడుతుందనే విషయం 2023 చివరి నాటికి ప్రకటించాలని మస్క్ భావిస్తున్నారు.

# టైటానిక్ కథ విషాదాంతం?

## అదృశ్యమైన కొన్ని గంటలకే పేలిపోయిన మినీ జలాంతర్గామి

అట్లాంటిక్ సాగర జలాల్లో గల్లంతైన మినీ జలాంతర్గామి ఉదంతం విషాదాంతమయింది. అందులోని పైలట్‌తో సహా ఐదుగురు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారని ఆపరేషన్ చేపట్టిన అమెరికా కోస్ట్‌గార్డ్ ప్రకటించింది. నాలుగు రోజులపాటు ఆపరేషన్ చేపట్టిన తర్వాత ఈ విషాద ప్రకటన చేసింది. అయితే, టైటాన్ సబ్‌మెర్సిబుల్ కోసం ఇంత భారీ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. ఆ మినీ జలాంతర్గామి మాత్రం అదృశ్యమైన కొన్ని గంటలకే పేలిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. రిమోట్‌తో నడిచే వాహనం ద్వారా నీటి అడుగున దొరికిన శిధిలాలను పరిశీలించిన తర్వాత టైటాన్ సబ్‌మెర్సిబుల్‌లోని ఐదుగురూ తమ మినీ జలాంతర్గామి అంతర్గత పేలుడు కారణంగా మరణించారని కోస్ట్ గార్డ్ గురువారం తెలిపింది. నాలుగు రోజులపాటు ఆపరేషన్ చేపట్టిన తర్వాత ఈ విషాద ప్రకటన చేసింది. అయితే, టైటాన్ కోసం ఇంత భారీ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. ఆ మినీ జలాంతర్గామి మాత్రం అదృశ్యమైన కొన్ని గంటలకే పేలిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. అమెరికా నేవీ వ్యవస్థలకు వినిపించిన పేలుడు శబ్దాలే ఇందుకు బలాన్ని



చేకూరుస్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం టైటాన్ జలాంతర్గామి బయులుదేరింది. అదృశ్యమైన కొన్ని గంటలకే భూ గర్భంలో పేలుడు శబ్దాలు వినిపించాయి.

జలాంతర్గాములను పసిగట్టేందుకు యూఎస్ నేవీ వినియోగించే రహస్య శబ్ద పర్యవేక్షణ వ్యవస్థ వీటిని గుర్తించింది. మైక్రోఫోన్ల ద్వారా వచ్చిన సమాచారాన్ని విశ్లేషించగా.. ఏదో పేలుడు సంభవించిందనే నిర్ధారణకు వచ్చాం. ఓషన్‌గేట్‌కు చెందిన టైటాన్ అదృశ్యమైన కొంత సేపటికే ఈ పేలుడు జరిగిందని అమెరికా రక్షణశాఖకు చెందిన ఓ అధికారి మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం టైటాన్ శకలాలను గుర్తించిన ప్రాంతంలోనే ఆ పేలుడు జరిగిందన్నారు. దీన్ని బట్టి చూస్తే ఆదివారం మధ్యాహ్నమే టైటాన్ పేలిపోయి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతోపాటు, అందులోని ఆక్సిజన్ 96గంటలకు సరిపడా ఉండటంతో గురువారం సాయంత్రం వరకూ ఆపరేషన్ చేపట్టారు. అదే సమయంలో జలాంతర్గామి తోక భాగంతో పాటు ల్యాండింగ్ ఫ్రేమ్‌లు లభ్యం కావడంతో అది పేలిపోయిందని నిర్ధారించారు. టైటానిక్ శిథిలాలకు సుమారు 480 మీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు.



హజ్ యాత్ర కోసం ఇప్పటి వరకు

### సౌదీకి 15 లక్షల విదేశీ యాత్రికులు

వార్షిక హజ్ యాత్ర కోసం ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మంది విదేశీ యాత్రికులు దేశానికి చేరుకున్నారని సౌదీ అధికారులు తెలిపారు. అత్యధికులు విమాన మార్గంలో వచ్చారన్నారు. 2020లో మొదలైన కరోనా మహమ్మారి తరువాత ఎలాంటి ఆంక్షలు లేకుండా హజ్ యాత్ర జరగటం తిరిగి ఇప్పుడే. సోమవారం హజ్ ప్రారంభం వరకు ఇంకా ఎక్కువ మంది యాత్రికులు వస్తారని భావిస్తున్నారు. ఇస్లాం ఐదు స్తంభాలలో హజ్ ఒకటి. జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేసి మక్కా మసీదును సందర్శించాలని ప్రతి ముస్లిం కోరుకుంటాడు. ఇది ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన సమావేశాలలో ఒకటి. ఆ సారి యాత్రికుల సంఖ్య కరోని మహమ్మారికి ముందు స్థాయికి చేరుతుందని భావిస్తున్నట్లు సౌదీ అధికారులు తెలిపారు. 2019లో 24 లక్షల మందికి పైగా ముస్లింలు హజ్ యాత్ర చేశారు.

### 13 రష్యా క్షిపణులు కూల్చివేశాం ఉక్రెయిన్ ప్రకటన



కీవ్: రష్యా దళాలు తమ దేశానికి పశ్చిమాన ఉన్న ఎయిర్‌ఫీల్డ్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించిన 13 క్రూయిజ్ క్షిపణులను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ శుక్రవారం తెలిపింది. ఖ్మెల్నిట్స్కి ప్రాంతంలోని మిలటరీ ఎయిర్ ఫీల్డ్‌ను లక్ష్యంగా చేసుకుని రష్యా వీటిని ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొంది. అర్ధరాత్రి సమయంలో కాస్పియన్ సముద్రం నుండి నాలుగు టీయూ 95 ఎంఎస్ బాంబర్ల నుండి ఈ క్షిపణి ప్రయోగాలు జరిగాయి అని వైమానిక దళ ప్రకటన తెలిపింది.

## ప్రధానమంత్రి ఈజిప్ట్ మసీదు సందర్శన



భారత్‌లోని దావూదీ బోహ్రా ముస్లింలకు స్నేహ సందేశం ఈజిప్టు రాజధాని కైరో నడిబొడ్డున దాదాపు 1,000 సంవత్సరాల పురాతన కట్టడమైన ఇమామ్ అల్-హకీమ్ బి అమ్ర్ అల్లా మసీదును శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించనుండడం. భారతదేశంలోని దావూదీ బోహ్రా ముస్లింలకు  స్నేహ సందేశం పంపనుంది. భారతదేశంలోని దావూదీ బోహ్రా ముస్లింలతో దశాబ్దాలుగా మోదీ ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఈజిప్టు ప్రభుత్వ పర్యాటక, పురావస్తు మంత్రిత్వ శాఖ ప్రకారం రాజధాని కైరోలోని ఈ పురాతన మసీదును ఆరు సంవత్సరాల పాటు సాగిన పునరుద్ధరణ పనుల తరువాత ఇటీవలే తిరిగి తెరిచారు. కైరోలోని ఇస్లామిక్ ప్రాంతాల పర్యాటకాన్ని పెంచే ప్రణాళికలో భాగంగా ఈ పునర్నిర్మాణాలు జరిగాయి. ఈ పనికి దావూదీ బోహ్రా సమాజం కూడా నిధులు అందించింది. గుజరాత్ రాష్ట్రాన్ని చక్కగా పరిపాలించడంలో తనకు సహాయం చేసినందుకు, దేశభక్తి, చట్టాన్ని గౌరవించే, శాంతి-ప్రేమికులంటూ దావూదీ బోహ్రా ముస్లింలకు మోదీ తరచుగా కృతజ్ఞతలు తెలుపుతుంటారు.  కైరోలోని దావూదీ బోహ్రా కమ్యూనిటీకి ఈ మసీదు ఒక ముఖ్యమైన సాంస్కృతిక ప్రదేశం .దావూదీ బోహ్రాలు ఫాతిమీ ఇస్మాయిలీ తయ్యిబి ఆలోచనా విధానాన్ని అనుసరిస్తారు. వారి విలక్షణమైన వారసత్వం ఈజిప్టులో మొదలై, 11వ శతాబ్దంలో యెమెన్ మీదుగా భారతదేశం చేరారు. 1539 తరువాత భారతీయ సమాజం చాలా పెద్దదిగా పెరిగింది, ఈ శాఖ ప్రధాన స్థానం యెమెన్ నుండి భారతదేశంలోని సిధ్‌పూర్ (గుజరాత్) కి మారింది. ఇప్పుడు కూడా. సిద్ధపూర్‌లో వీరి పూర్వీకుల హవేలీలు (ఇళ్లు) ఉన్నాయి. ఈ సమాజం లోని పురుషులు విలక్షణమైన తెల్లని బట్టలు, బంగారు టోపీలను ధరిస్తారు. మహిళలు రంగురంగుల బురఖాలను ధరిస్తారు. ఇతర ముస్లిం స్త్రీల మాదిరిగా నల్లటి బురఖాలు ధరించరు. ప్రధాని మోదీకి దావూదీ బోహ్రాలతో సత్సంబంధాలు ఉన్నాయి. 2011లో, గుజరాత్ ముఖ్యమంత్రిగా, దావూదీ బోహ్రా కమ్యూనిటీకి చెందిన అప్పటి మత పెద్ద సయ్యద్నా బుర్హానుద్దీన్ 100వ జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆయన సంఘాన్ని ఆహ్వానించారు. 2014లో ఆయన మరణించిన తర్వాత, ఆయన కుమారుడు, వారసుడు సయ్యద్నా ముఫద్దల్ సైఫుద్దీన్‌కు సానుభూతి తెలిపేందుకు ప్రధాని మోదీ కూడా ముంబై వెళ్లారు. 2015లో, ప్రధాని పదవి చేపట్టిన తరువాత దావూదీ బోహ్రా సమాజం ప్రస్తుత అధిపతి సయ్యద్నా ముఫద్దల్ సైఫుద్దీన్‌ను మరొకసారి కలిశారు. మోదీకి ఆయనతో ఎల్లప్పుడూ సత్సంబంధాలే ఉన్నాయి. ముంబైలోని మరోల్‌లో అల్జామియా-తుస్-సైఫియా (ది సైఫీ అకాడమీ) కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన సందర్భంగా, తాను కూడా వారి కుటుంబంలో భాగమని దావూదీ బోహ్రా సమాజానికి ప్రధానమంత్రి మోదీ చెప్పటం విశేషం.


TIRUMALA TIRUPATI DEVASTHANAMS
श्रीनिवासो विजयते
శ్రీవాణి ట్రస్ట్ పేరుతో
జగన్ రెడ్డి
గోల్ మాల్
?
సుబ్బారెడ్డి విడుదల చేసిన శ్వేతపత్రం
మొత్తం అనుమానాలే?
ఎన్ని టికెట్లు అమ్మింది
ఎందుకు చెప్పలేదు?
రూ.10 వేల టికెట్
క్యాష్‌లో ఇవ్వటం ఏంటి?
ట్రస్ట్ ఆడిట్ ఎందుకు
చేయటం లేదు?
4 ఏళ్ళ వరకు రసీదు
ఎందుకు ఇవ్వలేదు?